# అర్హులకే ప్రభుత్వ పథకాలు

ఒక్క అనర్హుడికి

ప్రభుత్వ పథకాలు అందినా

మధ్యలోనే ఆపేస్తాం

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

8 లో




నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 27 | జనవరి | 2025 | పేజీలు : 25






## నేడు దేశమంతా ఒకే పండగ అయితే

# రాష్ట్రానికి రెండు పండగలు

ధర్మసాగర్ జనవరి 26 (మేజర్ న్యూస్); భారతదేశమంతా ఒకే పండగ (76వ గణతంత్ర దినోత్సవం) తెలంగాణ రాష్ట్రం రెండు పండుగలను నిర్వహించుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ధర్మసాగర్ మండలం

మిగతా 2లో..

మొదటి విడతలో నాలుగు లక్షల 50 వేలు ఇండ్ల మంజూరి

నాలుగు పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ

క్యాతంపల్లి గ్రామాన్ని అదృష్టం వరించింది

## ప్రభుత్వ సంక్షేమ పథకాల దరఖాస్తు

# నిరంతర ప్రక్రియ

నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలి: మంత్రి సీతక్క



గోవిందరావుపేట, జనవరి 26 (మేజర్ న్యూస్ సూర్య): ప్రభుత్వ సంక్షేమ పథకాలకి దరఖాస్తు నిరంతర ప్రక్రియ అని, నిబంధనల మేరకు అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావుపేట మండలం రాఘవపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర

మిగతా 2లో..



## ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ అధికారులు

# నిబద్ధతగా పనిచేయాలి

మంత్రి కొండా సురేఖ

ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్

2 లో



5 లో



## నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్థవంతంగా కృషి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



5 లో

## ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం

సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ

రోడ్డు ప్రమాదంలో

## అక్కడికక్కడే నలుగురు మృతి

2 లో

వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన (బయటకమ్మరి) వలస కూలీలు మృతి

నుజ్జు నుజ్జైన రెండు ఆటోలు



## ప్రభుత్వ సంక్షేమ పథకాల దరఖాస్తు

# నిరంతర ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి..

టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలందరు కలిసి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం వచ్చిన ఒక్క సంవత్సరం లోనే ఆరు గ్యారెంటీ లు అమలు చేశామని, ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా ఒక్కొక్క ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12,000 జనవరి 26 నుండి ఇస్తున్నామని అన్నారు. భూమిలేని రైతు కూలీల కొరకు 12,000 ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకి ఇళ్ళు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉంటే అందరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని అలాగే ప్రజలు ఎవరికైనా అర్హత లేకుండా పథకాలు పొందితే తెలియజేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఏఓ సురేష్ కుమార్, తహసిల్దార్ సృజన, ఎంపిడిఓ జవహర్ రెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ అధికారులు

# నిబద్ధతగా పనిచేయాలి

వర్ధన్నపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ అధికారులు నిబద్ధతగా పనిచేయాలని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఆదివారంప్రజా పాలన ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం వర్ధన్నపేట మండలం వెంకట్రావుపల్లి లోఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొని ప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు రైతుబంధు, రైతు రుణమాఫీ తమకు వద్దని బడుగు బలహీన మైనారిటీ వర్గాల ప్రజలకు చెందాలని కోరుకున్నారని అన్నారు. అందుకు సీఎం గారు అభినందించారు. ప్రజా పాలన ప్రభుత్వం గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించ గలుగుతున్నామని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి తో పాటు రైతు రుణమాఫీ,సన్నాలకు 500 బోనస్ ఇప్పించడం వలన రైతు భరోసా కంటే బోనస్ ఎక్కువ మేలు చేసిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ప్రతి ఎకరానికి 12 వేల చొప్పున రెండు విడతలుగా 6 వేల రూపాయలను రెండు విడతలుగా సాగు చేసే భూమికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఒక రూపాయి కూడా దుర్వినియోగం కావద్దనే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు దక్కేల అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వగా, ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తుందన్నారు.ప్రజా పాలన ప్రభుత్వం విద్య, వైద్యం లక్ష్యంగా ముందుకు పోతుందనీ,ప్రభుత్వం బాగుండాలంటే ప్రభుత్వ అధికారులు నిబద్ధతగా పనిచేయాలని అందుకోసం జిల్లా కలెక్టర్, వారి యంత్రాంగం అహర్నిశలు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ను మంత్రి అభినందించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లు మా నియోజకవర్గానికి సరిపోవని, ఇక్కడ బడుగు బలహీన ,బీసీ మైనారిటీ కుటుంబ సభ్యులు ఎక్కువగా ఉన్నారని వారికి



అదనంగా ఇల్లు పెంచాల్సిందిగా ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖను కోరారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించుటకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ముందుగా వెంకట్రావు పల్లె గ్రామ ప్రజలకు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోవు నాలుగు సంక్షేమ పథకాలలో గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసి న లబ్ధిదారులకు గుర్తింపు పత్రాలను అందజేయడమైనదని,వెంకట్రావు పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వచ్చిన దరఖాస్తుల్లో 30 ఎంపిక చేసిన లబ్ధిదారుల సంఖ్య 21 రూ.1,26,000, ఆహార భద్రత కార్డులలో మొత్తం దరఖాస్తుల సంఖ్య 132 రాగా ఎంపిక చేసిన లబ్ధిదారులు 108 అందులో కొత్తవి 56 చేర్పులు 52. రైతు భరోసా లో లబ్ధిదారుల సంఖ్య 347 కాగా మొత్తం ఎకరాలు 851 కు గాను ఐదు లక్షల 5,224. ఇందిరమ్మ ఇండ్లు మొత్తం దరఖాస్తులు 110 కాగా ఎంపిక చేసిన లబ్ధిదారులు 91 మందికి మంజూరి పత్రాలను అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ సత్యపాల్ రెడ్డి తాసిల్దార్ విజయసాగర్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు దేశమంతా ఒకే పండగ అయితే రాష్ట్రానికి రెండు పండగలు

మొదటి పేజీ తరువాయి..

క్యాతంపల్లి గ్రామంలో ఆదివారం నాలుగు పథకాల అమలుపై మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్గన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి రెండవ పండుగ గా నాలుగు పథకాలను ఒకేసారి అందిస్తుందని అన్నారు. ధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి గ్రామానికి తన చేతుల మీదుగా ఈ నాలుగు పథకాల సంబంధించిన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చడం నాకు అదృష్టంగా ఉందని అన్నారు. రాజకీయాల్లో సీనియర్ అయిన కడియం శ్రీహరితో వేదిక పంచుకోవడం సంతోషంగా ఉందని పొంగులేటి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 606 మండలాల్లోని 606 గ్రామపంచాయతీలో ఒకే రోజున నాలుగు పథకాలు అయినా రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టి ఒకేరోజు అందరికీ లబ్ధి చేకూర్చిందని అన్నారు. క్యాతంపల్లి గ్రామంలో 355 ఇందిరమ్మ ఇండ్లు, 207 రేషన్ కార్డులు,751 రైతు కూలీలకు రైతు భరోసా, 43 మందికి రైతు భరోసా క్రింద నేడు ఒక్కరోజే లబ్ధి చేకూర్చుతుందని మంత్రి అన్నారు. ఈ నాలుగు పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. ఈ నాలుగు పథకాల వర్తింపుకోసమే ప్రజల క్షేమాన్ని కోరుతున్న ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన్నే ఉంటుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి మంటలు ఉండవని గత పాలకులు దొరల పాలన పరిపాలించారని ఆయన విమర్శించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నేడు ఆయా గ్రామాల్లో అనేకమంది దరఖాస్తులు చేసుకుంటున్నారని అందరికీ ఒకేసారి ఇవ్వకుండా విడతల వారీగా అర్హత గల ప్రతి సభ్యునికి పథకాలు అమలు చేసి తీరుతామని మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని 200 యూనిట్ల ఉచిత కరెంట్ 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 25 శాతం కాస్మెటిక్ రీఛార్జీలు పెంచామని మంత్రి






గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు (ఫైనాన్స్) రామకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి లు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు మాటలు మాత్రమే చెప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను పక్కనబెట్టి దొరల గడీల పాలన అందించింది అన్నారు. కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇందిరమ్మ రాజ్యమంటే పేదలరాజ్యమని అన్నారు. పేదల రాజ్యంలో ధనుకులకు ఎవరికైనా ఆయా పథకాలు వర్తించినట్లయితే ఫిర్యాదు చేయవలసిందిగా నాయకులు అధికారులు కోరారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగానే ఈ నాలుగు పథకాలు అందిస్తున్నాయన్నారు.



ప్రతిపక్షాలు మాట్లాడాలి కాబట్టి వారికి తోచిన విధంగా మాట్లాడుతూ ఆరు పథకాలు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తూ పబ్బంగ డుపుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వాన్ని సంగతి ప్రజలకు తెలుసని రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో అబద్ధం ఆడే వారిని ప్రజలు దరికి చేరనివరని అన్నారు. రాష్ట్రంలో వరంగల్ జిల్లాను రెండవ రాజధానిగా తీర్చిదిద్దేందుకై కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాయకులు వరంగల్ జిల్లా అభివృద్ధికై ఆరువేల కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని, వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్, భూగర్భ డ్రైనేజీ, మాములు ఎయిర్పోర్టు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నేతలు సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని12 గ్రామాలను ఎంపిక చేసి గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసామన్నారు. ఆయా గ్రామాల్లో ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులందరికీ ఆయా పథకాలను నేడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఫైనాన్షియల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా పరిషత్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి,ఆర్డీవో రమేష్ రాథోడ్, మండల స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సదానందం తోపాటు అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## గణపేశ్వర ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు




గణపురం జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని గణపేశ్వర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రచయిత, కవి తాళ్లపల్లి యాదగిరి గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ కన్నె బోయిన కుమార్ యాదవ్, ఎండి చోటే మియా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, గణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ నారాయణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గంధం ఓదాకర్, పాత్రికేయులు తంగళ్లపల్లి వెంకన్న, రౌతు కిషోర్, లావుడియా వినోద్ కుమార్, పైడిమల్ల నరేష్, కొయ్యల గౌతమ్ గౌడ్, గొర్రె ఎల్లయ్య యాదవ్, పెద్ది ప్రశాంత్, తాళ్లపల్లి యుగంధర్ గౌడ్, పసునూటి శంకర్ బాలాజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## 5వ బెటాలియన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం





గోవిందరావుపేట, జనవరి 26 (మేజర్ న్యూస్ సూర్య): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు 5వ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇన్చార్జ్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం మొదట గౌరవ వందనం అందుకని అనంతరం జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారుల సేవను గుర్తించి ప్రభుత్వం అందచేసినటు వంటి అతి ఉతకృష్ట సేవా పథకం – ఆర్.ఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ బాబుల్ రెడ్డి కి ఉతకృష్ట సేవ పథకంను ఆర్ఐ జి. కార్తీక్ లకు ఇన్చార్జ్ కమాండెంట్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం విధుల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన 40 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ –అనిల్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు–కార్తీక్,శ్రీనివాసులు, అన్నయ్య, రాంప్రసాద్ ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొని ధ్యానం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



వేలేరు జనవరి 26 సూర్య న్యూస్ :మండల వ్యాప్తంగా ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .గ్రామాలలో వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలా డింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.తహసీల్దార్ కార్యాల యం లో హెచ్ కోమి, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ. ఏ సురేష్, ఎంపీడీఓ కార్యాలయం లో స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య జెం డా ను ఎగరవేసి అనంతరం జాతీయ గీతం ఆలాపిం చారు.తహసీల్దార్ కార్యాలయం లో విద్యార్థులకు బుక్స్, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమం లో అధికారులు, కార్యాలయ సిబ్బంది, పోలీస్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



కన్నాయిగూడెం, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామినాభి వృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డా.దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు ఆదివారం రోజున ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎం డి. అప్సర్ పాషా జెండా ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం డి అప్సర్ పాషా, మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మాట్లాడుతూ డా



'బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.లౌకికత్వం సమానత్వమే రాజ్యాంగం ముఖ్య ఉద్దేశమని, భారతదేశానికి రాజ్యాంగం కవచంలాంటిదని అన్నారు.స్వాతంత్రం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింసా, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.అలాగే మరొకసారి దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమాజీ ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



గోవిందరావుపేట జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 76వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని ఎంపీడీవో జి జవహర్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్ర మము నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, చాక్లెట్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులకు సిబ్బందికి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిఓ శరత్ బాబు, వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఏపీఓ ప్రసూన, కార్యాలయ, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ మహిళా ప్రశంసా పత్రం అందుకున్న ఐసీడీఎస్ సూపర్వైజర్



కన్నాయిగూడెం, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య ): ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలలో చేసిన సేవలను గుర్తించి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా చేతుల మీదుగా ఐసీడీఎస్ సూపర్వైజర్ బి. పుష్పవతి ఉత్తమ ప్రశంసా పత్రంను తీసుకోవడం జరిగింది. అలాగే తుపాకులగూడెం 2అంగన్వాడీ టీచర్ వై. యశోద సేవలను గుర్తించి ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం తీసుకోవడం జరిగింది.

## విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

### మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్




టేకుమట్ల జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, విజ్ఞానవంతులై భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో మాతృశ్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. పాఠశాల ఉపాధ్యాయులు.స్థానిక నాయకులతో కలసి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ విద్య ద్వారానే ఉన్నత శిఖ ఉన్నత శిఖరాలను అధిరోహించగలం తద్వారా దేశానికి సేవ చేసి పేదరికాన్ని నిర్మూలించడంలో నిలవాలని ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి టి సి ఏనుగు లచ్చిరెడ్డి,మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతల శ్రీనివాస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మాదం కొమరయ్య, గరిమిళ్ళపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధాసారపు సదానందం గారు ఉప్పల రాజుగారు మాజీ సర్పంచ్ సోరుపాక సదానందం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి గారు ఉపాధ్యాయులు రామచందర్ మల్లయ్య పృథ్వీరాజ్ విద్యార్థులు యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 26 (మేజర్ న్యూస్): భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,



అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి



సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, ఎస్పి డాక్టర్ శబరీష్, ఓఎస్డి మహేష్ బాబా గీతే, ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, అదనపు ఎస్పి సదానందం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆర్డీఓ వెంకటేష్, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. బాలబాలికలు



ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మంత్రి, కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. బేటి బచావో బేటి పడావో కిట్లను పంపిణీ చేశారు. ఈడి ఎస్సీ కార్పొరేషన్ కమ్యూనిటీ బోర్వెల్/ట్యూబ్ వెల్ చెక్కులను, 20.00 కోట్లు చెక్కులను మంత్రి, కలెక్టర్ పంపిణీ చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, పశువైద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, సివిల్ సప్లయి, విద్యుత్తు, ఆర్టీసీ, హౌసింగ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.

---

## రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృతి

### లారీ డ్రైవర్ మత్తులో ఉండడమే ప్రధాన కారణం



వరంగల్ ప్రతినిధి జనవరి26 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి మామునూర్ వద్ద లారీ రెండు ఆటోలను డీ కొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఖమ్మం వైపు నుండి ఇనుప స్థంబాల హెవీ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న లారీ మామునూర్ వద్ద భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో వరంగల్ వైపు వస్తున్న రెండు ఆటోలను డీ కొట్టడంతో ఆటోలో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతుల్లో తండ్రి ఇద్దరు కూతుళ్లు,ఒక బాబు ఉన్నట్టు సమాచారం. హెవీ లోడ్ తో ఉన్న లారీ మత్తు లో ఉండి ఆ జాగ్రత్తగా వాహనం నడుపుతూ ఆటోలను డి కొట్టడంతో ఆటోలు, ఆటోల్లో ఉన్నవారు ఇనుప స్థంబాల మధ్యలో,రోడ్డు పక్కన చెల్లాచెదురుగా చనిపోయి పడి వున్నాయి.వీరు మద్యప్రదేష్ భూపాల్ ప్రాంతంలోని లలిత నగర్ పోలార్ రోడ్డు కు చెందిన వారుగా గుర్తించారు.వీరు వలస కూలీలు గా( బయటకమ్మరి) వృత్తి చేసుకుంటు జీవణం సాగిస్తారని తెలిపారు. నాలుగు రోజులుగా మామునూర్ లోనే ఉంటు తాయారు చేసిన వస్తువులను అమ్ముకుని ఉన్నారని సమాచారం. అదివారం ఉదయం వేరే చోటుకు వెళ్ళే క్రమంలో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.సంఘటన స్థలంలోకి చేరుకున్న మామునూర్ పోలీసులు మృతదేహాలను వెలికి తీసి ఎంజిఎం మార్చురీకి తరలించారు.అలాగే గాయాలపాలైన మృతుల బందువులను, ఆటో డ్రైవర్లను చికిత్స నిమిత్తం ఎంజిఎం తరలించారు. రోడ్డు ప్రమాదానికి కారకుడైన డ్రైవర్ ను,లారీ ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు మామునూర్ పోలీసులు తెలిపారు.





---

# జిల్లా అభివృద్ధికి అందరూ సమిష్టి కృషి చేయాలి

### పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

### అర్హులకు న్యాయం జరిగేలా చూడాలి

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో ఘనంగా వేడుకలు

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్:జిల్లా అభివృద్ధికి అందరూ సమిష్టి కృషి చేయాలని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అర్హులకు న్యాయం జరిగేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.ఆదివారం డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జనవరి 26, 1950న మన దేశం స్వతంత్ర, ప్రజాస్వామిక గణరాజ్యంగా మారిందని, కాబట్టి ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశానికి రాజ్యాంగం రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ సభ సభ్యుల కృషిని అభినందించారు. ప్రతి భారతీయుడికి సమాన హక్కులు, స్వేచ్ఛా, సమానత్వం కల్పించిన గొప్ప రాజ్యాంగం మన రాజ్యాంగం అని, చాలా సంతోషమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మనదేశంలో అనేక మతాలు, భాషలు, సంస్కృతి సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శంగా





నిలుస్తున్నాయన్నారు. స్వాతంత్ర్య సాధనలో ఎందరో మహానీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారిని స్మరించుకుంటూ, అభివృద్ధిలో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి మనం అందరం కృషి చేయాలని సూచించారు. మన రాష్ట్రం, దేశం ఎల్లప్పుడూ అభివృద్ధిలో ముందుకుసాగాలని ఆకాంక్షించారు. పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించామని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ అనంతరం 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, భూపాలపల్లి మున్సిపాల్టీలో ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహించి జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించామన్నారుసంక్షేమ పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామసభల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటూ ప్రతి ధరఖాస్తును పోర్టల్లో నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆదివారం నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఈ పథకాలు చిట్ట చివరి లబ్దిదారులకు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ఎస్పి కిరణ్ ఖరే, ట్రేడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందచేశారు. వివిధ శకటాలు, విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

# ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షం



**సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ**

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**ఇందిరమ్మ రాజ్యం సొంత ఇంటి కల నెరవేరబోతుంది**

**లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ**

గణపురం/ భూపాలపల్లి రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య:ఇందిరమ్మ రాజ్యంలో అంతా సుభిక్షంగా సంక్షేమానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు. ఆదివారం



భూపాలపల్లి మండలం రాం పురం, గణపురం మండలం బుర్రకాయలగూడెం గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి చేశారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు.ప్రజల ఆశీర్వదించి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సంవత్సరకాలం లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు బుర్రకాయల గూడెంలోఇందిరమ్మ ఇండ్లు114 మందికి,రైతుభరోసా 470 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 మందికి, 32 మందికి రేషన్ కార్డులు మంజూరు అయినలబ్ధిదారులకు మంజూరు ప్రతులు అందచేశారు.ఈ సమావేశాల్లో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు నారాయణరావు, కుమారస్వామి, తహసిల్దారులు శ్రీనివాసరావు, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు ఇక్బాల్ హుస్సేన్, భాస్కర్, సింగిల్ విండో చైర్మన్ కుమార్ యాదవ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టప్ప, వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు సమర్థవంతంగా కృషి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ అర్బన్, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.ఆదివారం జిల్లా కేంద్రం లోని ధర్మకంచలో గల మినీ స్టేడియంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్ నితిన్, ఆర్డీవో గోపీరాం లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్తంగా సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించారన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తోం దని తెలిపారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినీవిద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, కరాటే, మార్షల్ ఆరట్స్ ప్రతిభ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.అదే విధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 64 కోట్ల 9 లక్షల చెక్కును, స్త్రీనిధి కింద రూ. 6 కోట్ల 30 లక్షల చెక్కులను మహిళలకు అందజేశారు. అనంతరం పోలీస్, వైద్య, గ్రామీణా భివృద్ధి, ఉద్యానవన, చేనేత, పౌరసరఫరాలు, వ్యవసాయ, అటవీ, జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ, మత్స్య శాఖ, విద్యా శాఖ, పేదరిక నిర్మూలన శాఖ, మెప్మా, ఎక్సైజ్, తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డీసీపీ, ఏఎస్పీ₹ సందర్శించి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకొని వారిని అభినందించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ వసంత, సిపిఓ పాపయ్య, డీసీఎస్ఓ సరస్వతి, డీఈఓ రమేష్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు

**రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేత**

వెంకటాపురం నూగూరు, జనవరి 26 సూర్య మేజర్ న్యూస్ : ములుగుజిల్లా వెంకటాపురం మండలం తహసిల్దార్ లక్ష్మి రాజయ్య, మండల పరిషత్



అభివృద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్, వెంకటాపురం మేజర్ పంచాయతీ కార్యదర్శి జి. ప్రవీణ్ లు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందజేయడం



జరిగిందిములుగు జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. పంచాయతి రాజ్ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,



ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. చేతుల మీదుగా అవార్డులను అందుకోవడం జరిగింది ఉత్తమసేవా అవార్డులు అందుకున్న అధికారులకు వెంకటాపు రం మండలంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది రాజకీయ పార్టీల నేతలు, గిరిజన సంఘాలు, పంచాయతీరాజ్, మండల పరిషత్, జి.పి. కార్యదర్శిల సంఘం, రెవెన్యూ, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగం భద్రంగా ఉంటేనే మనం భద్రంగా ఉంటాము



స్టేషన్ ఘనపూర్, జనవరి26,మేజర్ న్యూస్(సూర్య):మన రాజ్యాంగం ప్రమాదంలో పడిందని రాజ్యాంగం భద్రంగా ఉంటేనే మనం భద్రంగా ఉంటామని రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వద్ద ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశ పౌరునిగా రాజ్యాంగాన్ని తాను అమితంగా గౌరవిస్థానని తెలిపారు.డా. అంబెడ్కర్ బడుగు బలహీన వర్గాల వారికి బ్రహ్మాండమైన హక్కులను కల్పిస్తూ వాటిని కాపాడే రాజ్యాంగాన్ని రచించినందుకు ధన్యవాదాలు తెలిపారు.మనది అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని భిన్నత్వలో ఏకత్వం పాటిస్తూ,సమగ్రతను కాపాడుటకు సంఘటితంగా కృషి చేయడానికి రాజ్యాంగం తోడ్పడుతుందన్నారు. రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలు, హక్కులు కాపాడుతుందని అనేక సవాళ్ళను ఎదుర్కొని నిలబడ్డదని పేర్కొన్నారు. అది ఎప్పుడు ప్రమాదంలో

**షెడ్యూల్ కులాలకు 18 శాతం రిజర్వేషన్ పెంచాలి**

**సెక్యులర్ పదాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారు**

**మత విద్వేశాలు రెచ్చగొట్టడంలో మన దేశం ముందుంది**

**మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

పడిన ప్రజలు అడ్డుకుని కాపాడుకుంటారన్నారు.పేద,దళిత వర్గాలు తలెత్తుకుని తిరిగే విధంగా ఉన్నటువంటి రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కొంత మంది సెక్యులర్ అనే పదాన్ని తొలగించి దొడ్డి దారిన రాజ్యాంగం మార్చే ప్రయత్నంలో బాగంగా రిజర్వేషన్ ఎత్తివేసే కుట్ర చేస్తున్నారన్నారు.ఈ విషయాన్ని మేధావులు ప్రజలు గమనించి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు.ప్రజలందరూ ఒక్కటిగా ఉంటే కులాల,మతాల పేరిట చీలికలు చేసి కొన్ని రాజకీయ పార్టీలు మతాలను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు.రాజ్యాంగాన్ని పాలకులు తమకు అనుకూలంగా మలుచుకునే ఆలోచనలు ఉన్నారని పార్టీలకతీతంగా దానిని కాపాడుకోవాలన్నారు. బీజేపీ ప్రభుత్వానికి పేదల,దళితుల,మైనారిటీల పట్ల చిన్న చూపు ఉందన్నారు. మైనారిటీలపై,మహిళలపై, చర్చిలు, మసీదులపై దాడులు జరుగుతున్నాయ న్నారు. ప్రపంచ దేశాలలో మత వి ద్వేషాలు రెచ్చగొట్టడంలో మనదేశం ముందుందని ఒక ప్రముఖ పత్రికా సర్వేలో తేలిందన్నారు.ఇది భారతదేశ అభివృద్ధికి మంచిది కాదని,ప్రపంచ దేశాలలో మన ప్రజాస్వామ్య వ్యవస్థ నవ్వులపాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్ 15 శాతం ఉందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి18 నుంచి 19 శాతం పేరిగిన షెడ్యూల్ కులాలకు రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లకు సుప్రీం కోర్టు ఏనాడు అవరోదం కాదని, రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి సుప్రీంకోర్టుకు లోబడి రిజర్వేషన్లు పెంచాలన్నారు.గత 30 ఏళ్లుగా దండోరా ఉద్యమంతో ఎస్సీ వర్గీకరణ చేయాలని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దీని వల్ల కేంద్ర ప్రభుత్వం తన గౌరవాన్ని కాపాడుకుందని పేర్కొన్నారు. కమీషన్ల



పేరిట,చర్చల పేరిట ఎస్సీ వర్గీకరణ ఆలస్యం చేయకుండా త్వరితగతిన వర్గీకరణ చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ మారుజోడు రాంబాబు,స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,రైస్ మిల్లర్స్ అసోసియోషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు నీల శ్రీధర్, మాజీ ఎంపీటీసీలు గన్ను నర్సింహులు,బూర్ల లత శంకర్,గుర్రం రాజు,పురుమాని రజాక్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి,మారపాక వసంత్,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,జిల్లా నాయకులు చింత కుంట్ల నరేందర్ రెడ్డి,చింత ఎల్లయ్య, బూర్ల శంకర్,తోట సత్యం,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్,మండలాధ్యక్షుడు రాపోలు శివచరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు



కన్నాయిగూడెం, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ,పూజారి కిషోర్,మతం వెంకటేష్,దుర్గం నారాయణ, ఆలం రాంబాబు,కన్నాయిగూడెం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు చిలుముల రాంబాబు, కన్నాయిగూడెం మాజీ సర్పంచ్ ఆలం ప్రభాకర్,కన్నాయిగూడెం మండల యూత్ అధ్యక్షులు నరెల్ల అశోక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మావూరి వెంకటయ్య, సింగారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గడ్డం నరేందర్,ఏటూరు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సంజీవ్, చింతగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గోస్సుకుల శ్రీనివాస్,ముప్పనపల్లి యూత్ నాయకులు కాటం రెడ్డి,లక్ష్మీపురం గ్రామ పార్టీ అధ్యక్షులు నామని తిరుపతి,బిఆర్ఎస్ నాయకులు కావిరి నర్సింహారావు, జనగాం రవీందర్, కుమ్మరి దుర్గారావు,చిలుముల అశోక్,చిలుముల పోసయ్య, ఐలయ్య, దుర్గం వెంకటయ్య, పీరీల కేశవులు,బైకపతి వాసంపల్లి,సాగర్,సురేష్,రాకేష్,కొయ్యల రాజు,కావిరి సమ్మయ్య(సార్),సునారికాని మల్లయ్య,మంచాల లక్ష్మినారాయణ, ఆకుల నారాయణ,బిఆర్ఎస్వీ జిల్లా నాయకులు దుర్గం రాజుకుమార్, కావిరి అంజన్ రావు,కుమ్మరి బైకపతి తదితరులు ఉన్నారు.



## ప్రజల మన్ననలు పొందేలా పోలీసులు విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె**

**జిల్లా పోలీస్ కార్యాలయం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 26 మేజర్ న్యూస్: ప్రజల మన్ననలు పొందేలా పోలీసులు విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్పి కిరణ్ ఖరే జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రశాంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నామనిఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవమని ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా మనం స్వేచ్ఛ, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన ఏడు దశాబ్దాలలో





భారతదేశం అన్ని రంగాల్లో ఘనంగా ప్రగతి సాధించిందని, ఆర్థిక వృద్ధి, సాంకేతిక వృద్ధి, సామాజిక పురోగమనం సాధించామన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి పౌరునికి చేరేలా చేయడం అందరి సమిష్టి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు సహజ వనరులను సమకూర్చడానికి మనవంతు పాత్ర పోషించాలని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అంకిత భావం తో భాద్యతగా ఉంటూ జిల్లా ప్రజలు హర్షించేల పోలీస్ విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు తమ పనినీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, డిఎస్పీలు, సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, డిపిఓ ఏవో ఫర్హాన, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## చెల్పూర్ వర్తక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

గణపురం రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ లోని శ్రీ శ్రీనివాస వర్తక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అయితు రమేష్ అధ్యక్షులు పుట్టపాక కిరణ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు అడ్డూరి శ్రీధర్ రావు ములుకనూరి యాదగిరి సూర సంతోష్ , ప్రధాన కార్యదర్శి ఎన్ అశోక్ , కోశాధికారి పి రవీందర్ ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, గడి రాజబాబు, పెండ్యాల రఘుపతి, దుంప నర్సయ్య, ముప్పిడోజు శ్రీనివాస్, అటుకపురం వీరాచారి యుగేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ముప్పిడోజు రాజు, ఆవుల శంకర్, అడ్డగుడి రాజేందర్, క్యాతరాజు సంతోష్, సంయుక్త కార్యదర్శి పట్టెం భద్రయ్య, ప్రచార కార్యదర్శులు గిద్దమారి సుధాకర్ రెంటాల రమేష్ గడ్డం ఇజ్జిగిరి పెద్ది సతీష్.నడిగొట్టు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలి

### భాజపా జిల్లా అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి

రేగొండ,జనవరి 26,మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో భాజపా మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ వేడుక లకు ముఖ్య అతిథిగా భాజపా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్స వంను జరుపుకోవడానికి మూలకారణం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని గుర్తుచేశారు.మన దేశ ఆర్థిక స్థితిగతులకై, దేశ అభివృద్ధికై,దేశ రక్షణ మెరుగుపరుచుటకై సమర్థవంతమైన ప్రజాస్వామ్య పాలన అందించడానికి





రాజ్యాంగం కల్పించిన ఘనత గూర్చి వివరించారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు,హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వేచ్ఛా,సమానత్వం సమగ్రత రేపటి మన భావితరాల భవిష్యత్తు నిర్మాణంలో,అలాగే మంచి నాయకుడిని ఎన్నుకునే విషయంలో రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు గురించి తెలియ జేశారు. అంబేద్కర్ కలిపించినటువంటి రాజ్యాంగాన్ని నిబద్ధతతో, నమ్మకం తో గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలసాని తిరుపతిరావు,జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గన్రెడ్డి లింగారెడ్డి,బిజెవైయం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్,బిజెవైయం మండల అధ్యక్షులు దయ్యాల కిరణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పెండాల రాజు, దుంపిల్లపల్లీ ఉప సర్పంచ్ నీరటి రంజిత్, బిజెవైయం నాయకులు రేసోజు శివరాజు,చావాటి సంతోష్, శంకర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ,హనుమకొండ కోర్టుల్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

వరంగల్ లీగల్ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్, హను మకొండ జిల్లా కోర్టుల్లో గణతంత్ర వేడుకలు ఆదివారం వేరువేరుగా ఘనంగా నిర్వహించారు. ఒకే ప్రాంగణంలో నెలకొన్న వరంగల్ ,హనుమకొండ జిల్లాల కోర్టుల్లో తొలుత వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మల గీతాంబా వరంగల్ జిల్లా కోర్టులో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం హనుమకొండ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు హనుమకొండ జిల్లా కోర్టులో జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాలు వేరువేరుగా తమ అసోసియేషన్ హాలు వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను వరంగల్ హనుమకొండ జిల్లాల న్యాయవాద సంఘాల అధ్యక్షులు





తీగల జీవన్ గౌడ్ ,మాతంగి రమేష్ బాబు ఎగరేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అన్నిచోట్ల హాజరయ్యారు. ఈ క్రమంలో కోర్టు శానిటేషన్ మహిళా సిబ్బందికి వరంగల్ ,హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు చీరలు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మిఠాయిల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాల అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్ ,జూనియర్ సివిల్ న్యాయమూర్తులు, ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ ల కార్యవర్గాలు ,బార్ కౌన్సిల్ మెంబర్లు, సీనియర్ ,జూనియర్ మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వ్యాయామఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పీడీ శ్రీనివాస్

స్టేషన్ ఘనపూర్, జనవరి26,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల లో ఫీజికల్ డైరెక్టర్ గా పని చేస్తున్న గుంటి శ్రీనివాస్ ఉయ్తమ వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం హైద్రాబాద్ లోని రాష్ట్రా ప్రధాన కార్యాలయం లో జరిగిన ఉత్తమ ఉపాధ్యా అవార్డు ప్రదానోత్సవంలో బాగంగా సంక్షేమ గురుకులాల్లో ఉత్తమరాష్ట్ర స్థాయి వ్యాయామ ఉపాధ్యా అవార్డును గురుకులవిద్యాలయాల కార్యదర్శి అల్గు వర్షిణి ఐఏఎస్ చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలు తన శిక్షణలో అనేక మంది విద్యార్థులను జాతీయ అండ్ రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తయారు చేయడం తో పాటు జోనల్ స్పోరట్స్ కోఆర్డినేటర్ గా తన ఆధ్వర్యంలో జోనల్, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహిం చడం జరిగిందన్నారు. తనకు ఈ అవార్డు వచ్చినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె. కృతమూర్తి , అధ్యాపకబృందం, డీసిఓ పి .శ్రీనివాస్, జోనల్ ఆఫీసర్ విద్యారాణి



అభినందనలు తెలిపారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసలు



మల్హార్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: మల్హార్ రావు మండల తహసీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కె రవి కుమార్ అందించిన ఉత్తమ సేవలకు గాను ఆదివారం 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశాంస ప్రత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి లు పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రశాంస ప్రత్రాన్ని అందుకున్న తహసీల్దార్ కె రవి కుమార్ కు అధికారులతో పాటు మండల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా వినియోగదారుల కమిషన్ లో

## ఘనంగా గణతంత్ర వేడుక



వరంగల్ లీగల్ జనవరి 26 :మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా వినియోగదారుల కమిషన్ లో గణతంత్ర వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు జి నాగరాజు మువ్వన్నెల జెండాను ఎగరేశారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మిఠాయిల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి ప్రదీప్ కుమార్ ,కే కరుణాకర్, అరవింద్ ,కమిషన్ సూపరింటెండెంట్ మధుసూదనాచారి, కమిషన్ సిబ్బంది మంజుల ,సరిత, లక్ష్మి, రాజేష్, అశోక్ ,సంతోష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గీసుగొండలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా ఘనంగా జరిగాయి. గాంధీజీ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారు భరత జాతికి చేసిన మేలును కొనియాడారు. పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండలంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ ఏ.మహేందర్,గీసుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ కృష్ణవేణి,తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎండి.రియాజుద్దీన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు



**ఒక్క అనర్హుడికి ప్రభుత్వ పథకాలు అందినా మధ్యలోనే ఆపేస్తాం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హసన్పర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాపాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో నాలుగు ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో సందేశాన్ని ఎల్ఈడి స్క్రీన్ ల ద్వారా ప్రజలు, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రభుత్వ పథకాల పంపిణీ సభలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 76వ గణతంత్ర దినోత్సవం దేశవ్యాప్తంగా ప్రజలు నిర్వహించుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తి చేసుకుని రెండో సంవత్సరంలోనికి అడుగు పెట్టిందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం దొరికినకాడికి అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను ఆనాటి ప్రభుత్వం మభ్యపెట్టిందన్నారు. రైతన్నల కష్టాలు, యువత బాధలు తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి సెక్టార్ లో ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా, అనేక కష్టాలు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పేదవాడికి గడిచిన పది సంవత్సరాలలో అద్భుతాలు కాగితాల మీద, టీవీల మీద మాత్రమే చూపించి మాయమాటలతో రెండు సార్లు అధికారంలోనికి వచ్చిందన్నారు. వ్యవసాయానికి యోగ్యమైన భూమికే ఇందిరమ్మ ప్రభుత్వంలో ఎకరానికి 12 వేల రూపాయలు రెండు విడతల్లో ఇచ్చేందుకు రైతు భరోసా పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఎక్కడ ఎటువంటి మీటింగ్ పెట్టినా భూములు ఉన్న రైతులకే రైతు భరోసా ఇస్తున్నారని, భూమి లేని నిరుపేద కూలీలమైన మా కుటుంబాల పరిస్థితి ఏంటి అని చాలామంది భూమిలేని నిరుపేద కుటుంబాలు అన్ని వేదికల మీద అడిగిన మాట వాస్తవం అన్నారు. భూమిలేని నిరుపేద కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతో ఇబ్బంది పడ్డారని అన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఒక ఇంటి ఆడబిడ్డ మరో ఇంటికి కోడలుగా వెళితే ఆ ఆడబిడ్డ ఉన్న ఇంటి యొక్క కార్డులో ఆ పేరు తొలగించి కోడలుగా వెళ్లిన ఇంట్లో ఆడబిడ్డ పేరు కలపడం జరుగుతుందన్నారు.గడచిన పది సంవత్సరాలలో అర్హులైన పేదవాళ్ళకి ఇచ్చే తెల్ల రేషన్ కార్డులను విస్మరించిన గత ప్రభుత్వం. ఈనాడు రాష్ట్రానికి ఎంత భారమైన ప్రతి పేద వాళ్ళకి రేషన్ కార్డు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రేషన్ కార్డుదారులకు రాబోయే రోజుల్లో సన్నబియ్యాన్ని కూడా ఇవ్వబోతున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా 2014 –2025 వరకు గత ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వాళ్ళందరికీ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంచి మనసున్న ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజల మనసు ఎరిగి పరిపాలించాలని తెలిసిన ప్రభుత్వం కాబట్టి గడిచిన ఐదు రోజుల్లో గ్రామ సభలను నిర్వహించుకున్నామని తెలిపారు. గ్రామసభలలో ఆడబిడ్డలు, అన్నదమ్ములు అప్లికేషన్లు ఇచ్చారని పేర్కొన్నా రు. వచ్చిన అప్లికేషన్లను క్రోడీకరించడానికి చాలా సమయం పడుతున్న కారణంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మొదలుపెట్టలేకపోయామని అన్నారు. పెంబర్తి గ్రామంలో ఏవిధంగానైతే కార్యక్రమాన్ని మొదలు పెట్టుకున్నామో ఇదే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నాలుగు కార్యక్రమాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఇవ్వటానికి సిద్ధంగా ఉందన్నారు. జాబితాలో ప్రభుత్వ పథకాలు రాలేదు అని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు అని, ఎప్పుడు అప్లై చేసుకుంటే అప్పుడు తప్పకుండా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ఏ కారణం చేత అయినా ఏ ఒక్కరికైనా ఆర్హులుకాని వాళ్ళకి ప్రభుత్వ పథకాలను ఇచ్చినట్లయితే వాటిని మధ్యలోనే తొలగిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదోళ్ల ప్రభుత్వం అని, పేదోళ్ల కష్టాలు తెలిసిన ప్రభుత్వం అన్నారు. పేదోళ్ల బాగోగుల కోసం నిరంతరం తపించే ప్రభుత్వం అని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటైన రెండు రోజుల్లోనే మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలను 40 శాతం కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు ప్రభుత్వ పథకాలను అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం రైతులకు, భూమిలేని నిరుపేదలకు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు వచ్చి అమలు చేస్తుందన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ పథకాలు ఇవ్వకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాలుగు పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలను అమలు చేయడం సంతోషక రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు నమ్మవద్దన్నారు.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం దళిత నియోజకవర్గమని పేర్కొన్నారు. దళితులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గ వర్గం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 3500 కాకుండా మరో 1500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. అర్హులకు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం నాలుగు రోజుల పాటు గ్రామ సభలను నిర్వహించుకున్నామని పేర్కొన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు తప్పనిసరిగా అందుతాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించాలనే ఉద్దేశంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలంలోని ఒక్కో గ్రామపంచాయతీలో గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామ సభల ద్వారా నాలుగు పథకాలకు దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు.

ఈ సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ధ్రువపత్రాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాగరాజు, రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ రామకృష్ణారావు, నాలుగు ప్రభుత్వ పథకాల ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు

# శారదా విద్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




పరకాల, జనవరి 26, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని ప్రముఖ విద్యాలయమైన శారదా విద్యాలయంలో 76 వ రిపబ్లిక్ డే వేడుకలను అంగ రంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండ్ర ఉమాదేవి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత దేశం రిపబ్లిక్ గా అవతరించిం దన్నారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరిం చారు. దేశంలోని పౌరులందరూ మన దేశాన్ని రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలతో అలరించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సుజినీ, నిరోష, రజని, రజిత, మంజుల, నాగరాజు , తాజోద్దీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యేపై కోడిగ్రుడ్డు విసిరిన కాంగ్రెస్ కార్యకర్త



నివ్వెర పోయిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్లకానిపర్తిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న సంక్షేమ పథకాలను ప్రారంభించడానికి ముఖ్యఅ తిథిగా వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపై కాంగ్రెస్



కార్యకర్త బొమ్మ కంటి ప్రశాంత్ కోడి కోడిగుడ్లను ఎమ్మెల్యే పైకి విసరండంతో పక్కనుండి వెళ్లి ఎమ్మెల్యే వెనుక ఉన్న ప్లెక్సీకి తగిలి కిందపడడంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఒక్కసారిగా నివ్వెర పోయారు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే తేరుకొని కోడి గుడ్డును విసిరిన కార్యకర్తను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు ప్లెక్సీలో ఉన్న ప్రశాంత్ పోటోను చించివేశారు.దీంతో గత కనపర్తి గ్రామంలో ఒకసారి అలజడి చెలరేగింది. గమనించిన పోలీసులు పరిస్థితిని అదుపులో తీసుకొచ్చారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హనుమకొండ పరేడ్ మైదానంలో జాతీయ జెండా ను ఎగురవేసిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**జిల్లా ప్రగతి వివరాల నివేదికను వివరించిన కలెక్టర్**

**పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



హనుమకొండ , జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ లోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానం లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వేడుకలలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య జిల్లా సమగ్ర ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తిలకించారు. జాతీయ స్థాయిలో విభిన్న రంగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసులకు పతకాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను కలెక్టర్ ప్రావిణ్య, సీపీ అంబర్ కిషోర్ ఝా, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అందజేసి అభినందనలు తెలియజేశారు. పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్ ను కలెక్టర్, పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, స్వాతంత్య సమరయోధులు, కవులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.





# అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుల పెత్తనం

**కార్యదర్శి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడి హల్ చల్**

**ఎమ్మెల్యే మురళి నాయక్ రాక కోసం అధికారుల పడిగాపులు**

**వర్షాకాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా ఎగనామం పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**పెంచిన పెన్షన్, మహిళలకు 2500/- అందేది ఎన్నడు?**

**సభలో ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్న పోలీసులు**

**ఎమ్మెల్యే ప్రసంగంలో కరెంట్ అంతరాయం**



ఇనుగుర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4 సంక్షేమ పథకాల అమలులో భాగంగా కోమటిపల్లిలోని పాత తండా గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన అధికారిక కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హల్ చల్ సృష్టించారు.సంక్షేమ పథకాల అమలుకు పైలాన్ ప్రాజెక్టుగా పాత తండాను ఎంచుకోగా స్థానిక కాంగ్రెస్ నాయకుడు గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇస్లావత్ చందు అనే వ్యక్తి ఏకంగా పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కూర్చొని తన పెత్తనాన్ని నిరూపించాడు.అధికారిక కార్యక్రమం మొదలయ్యి లబ్ధిదారుల వివరాలను ప్రకటించే క్రమంలో వేరే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రేషన్ కార్డుల జారీ విషయంలో బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయొద్దని మండల బీఆర్ఎస్ నాయకులు బొబ్బిలి మహేందర్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు.దీంతో ఇతర గ్రామానికి చెందిన వారు జోక్యం చేసుకోకూడదని ఎంపీఓ బదులిచ్చారు.అన్ని పథకాల లబ్ధిదారుల పేర్లు ఒక్కొక్కటిగా ప్రకటించి వారికి సంబంధిత ధ్రువపత్రాలను అందించడం జరిగింది.ఇదే క్రమంలో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ రాక కోసం





అధికారులు ఎదురుచూపులు చూడగా కార్యక్రమానికి హాజరైన మురళి నాయక్ ప్రసంగం ప్రారంభించిన అనంతరం సూర్య విలేకరి పెంచిన పెన్షన్, మహిళలకు 2500/- రూపాయలు మీద ఎమ్మెల్యేను ప్రశ్నించగా త్వరలోనే మిగుత పథకాలు అమలు చేస్తామన్నారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ సరఫరాను నిలిచివేసి తిరిగి ఎమ్మెల్యే వెళ్ళిపోయాక విద్యుత్ సరఫరాను అందించారు.ఇదే క్రమంలో పత్రికా మిత్రులు ఎమ్మెల్యేని పలు ప్రశ్నలను అడగగా పోలీసులు అడ్డుకోవడం జరిగింది.అంతే గాక గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కూర్చున్న స్థానాన్ని ఖాళీ చేయించి మరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆస్థానంలో కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి,వ్యవసాయ అధికారి మహేందర్,పాత తండా ప్రత్యేక అధికారి జ్యోతి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐదవసారి ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సిసి బాబా



గణపురం రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: గణపురం స్వర్ణ భారతి మహిళా సమాఖ్యలో సీసీగా పనిచేస్తున్న ఇంకేషావలి బాబా వరుసగా ఐదోసారి ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ ఖరె, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వరుసగా ఐదోసారి ఉత్తమ పురస్కారం అందుకున్న బాబాను స్వర్ణ భారతి మహిళా సమాఖ్య సహచర సిబ్బంది అభినందించారు.

## మల్హర్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






మల్హర్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన తాడిచర్ల లోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె రవి కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్యాం సుందర్, కొయ్యూరు పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్ స్పెక్టర్ వి నరేష్ లు జాతీయ జెండాను ఆవిష్కరించగ తాడిచర్ల సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఏఎమ్మార్ ఓసిపి ఆవరణలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ దేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి వినయ్ భాస్కర్, ఆయా పాఠశాల్లో ప్రదానోపాధ్యాయులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తదితర రాజకీయ పార్టీల నాయకులు, కులసంఘాల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.



## ఘనంగా సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు

మల్హర్, జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలంలోని నాచారం గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంబిస్తున్న నాలుగు పథకాలైన, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కారడ్స్ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి అవినాష్ చేతుల మీదుగా ప్రారంభించగా జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, తహసీల్దార్ రవికుమార్, ఎంపిడిఒ శ్యామ్ సుందర్, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, వ్యవసాయ అధికారి శ్రీజ, మాజీ ఎంపిపిలు చింతలపల్లి మాలహల్ రావు, ఇస్నాపు రవి, మాజీ సర్పంచ్ లు జగన్ నాయక్, రామయ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న గణపురం ఎస్ఐ అశోక్

గణపురం,జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా గణపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ రేఖ అశోక్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు



కాటారం, జనవరి 26, మేజర్ సూర్య న్యూస్: భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పిస్తున్న హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుదిల్ల శ్రీను బాబు అన్నారు. మండల కేంద్రంలో నీ అంబేద్కర్ కూడలిలో మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కాటారం, జనవరి 26 మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అద్దూరి బాబు, పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్ , గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగరవేశారు.





ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించుకోవడం భారతీయులందరికీ గర్వకారమణి అన్నారు.



రాజ్యాంగాన్ని అమలుపరచుకొని 76 సంవత్సరాలు పూర్తయింది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కిరాణా వర్తక సంఘము ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









**జాతీయ జెండా ఆవిష్కరించిన**

**కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ కేస జనార్ధన్.**

**విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన శ్రీరంగం నర్సింగ్**

**రావుకి వర్తక సభ్యులు శాలువతో సత్కరించారు**

మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య):76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కిరాణా వర్తక సంఘము భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు... అనంతరం నూతన జనరేటర్ ప్రారంభించిన కేస జనార్ధన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటితో 76 ఏళ్లు అవుతున్న సందర్భంగా దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ద్వారా సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కోశాధికారి బద్రీ,గౌరవ అధ్యక్షులు కర్లపాటి నారాయణమూర్తి ఉపాధ్యక్షులు శ్రీరంగం నరసింహారావు, చిదిరాల ఉమాశంకర్ మరియు కర్లపాటి శ్రీధర్ ఉపేందర్,శ్రీనివాస్,నగేష్, సందీప్ పాటు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కర్లపాటి హరి ప్రసాద్ సెక్రెటరీ వొల్లాల సాయి కృష్ణ, కోశాధికారి మిత్తింటి ఉపేందర్ కిరాణ వర్తక సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరేశం, ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సాయిబాబు, వంగర పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ దివ్య, వ్యవసాయ కార్యాలయంలో ఏవో పద్మ, ఎంఈఓ కార్యాలయంలో సునీత రాణి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ స్వరూప, ముల్కనూర్ కో–ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లో సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో ఆలయ ఈవో కిషన్ రావు, భరతమాత మండల సమైక్యలో ఏపిఎం దేవానంద్, వంగర గురుకుల విద్యాలయంలో ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఎస్ ఓ జ్యోతి, ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలు మరువలేనివన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**

**ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.**

మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ హాజరయ్యారు. వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు..ఈ వేడుకల్లో మహబూబాబాద్ డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్ పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ ప్రసంగిస్తూ.. భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని ప్రస్తావించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, గణతంత్ర వ్యవస్థ ద్వారా మన దేశం సాధించిన ప్రగతిని వివరిస్తూ, మన సాంస్కృతిక విలువలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించుకుని దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు..స్వాతంత్ర్యం మరియు ప్రజాస్వామ్య ప్రభావం భారత గణతంత్ర దినోత్సవం మనకు స్వతంత్ర భారత దేశపు గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని, దేశం అన్ని రంగాలలో విజయాలను సాధించిందని అన్నారు..వికాసం పట్ల దృష్టి మహబూబాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రస్తావిస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు, మార్కెట్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరిపెడ బస్టాండ్ ప్రామాణికం



- ఇచ్చిన ప్రతి హామీని పూర్తి చేస్తాం
- డోర్నకల్ అభివృద్ధికి బాటలు
- రూ.160కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల
- కాంగ్రెస్ అంటనే పేదల ప్రభుత్వం
- రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ
- అర్హులకు మాత్రమే రైతు భరోసా,ఆత్మీయ భరోసా
- నాలుగేళ్లలో 14వేల ఇండ్లు
- గత పదేళ్లపాలనలో నియోజవర్గం వెనుకబాటు
- నియోజకవర్గ అభివృద్ధికి బాటలు..
- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్

మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి మరిపెడ బస్టాండ్ ప్రామాణికం అని,కాంగ్రెస్ పాలనలోకి వచ్చాకే నిజమైన పేదలకు సంక్షేమాలు సక్రమంగా అందుతున్నాయని,గత పదేళ్లలో నాయకులు పేద ప్రజలు మోసం చేసి ప్రజలను మోసగించారని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.గత పాలకులు ముప్పై ఏండ్లు నియోజకవర్గాన్ని వెనుబాటుతనానికి గురి చేశారని,కేవలం స్వార్థ ప్రయోజనాలు కలిగిన పనులు చేసుకుని ప్రజా అభ్యున్నతిని గాలికి వదిలేశారని,తాను ఎన్నికైన ఏడాదిలోనే ముప్పై ఏండ్లా అభివృద్ధి పనులు ప్రతిపాదనలోకి తెచ్చి అమలు చేయటానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని లూనావత్ తండాలో ప్రారంభించారు. మండలంలో పైలెట్ గ్రామంగా ఎన్నికైన లూనావత్ తండాలో సాగుకు యోగ్యమైన 218మందికి రైతు భరోసా,ఆత్మీయ భరోసా 6కి,ఇందిరమ్మ ఇండ్లు 15మందికి అర్హత పత్రాలు అందించారు.అదే విధంగా నూతన రేషన్ కార్డులు 6,రేషన్ నిరంతర ప్రక్రియ అని లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాలను సంప్రదించి ఎప్పుడైనా దరఖాస్తులు చేసుకోవచ్చని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**గత పాలనలో వెనుకబడిన నియోజకవర్గం..**

గత ప్రభుత్వంలో పార్టీలకి అతీతంగా బడా నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు చెందాయని,బడుగు బలహీన వర్గాలకి సంక్షేమ పథకం అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.నేడు నియోజకవర్గం వెనుకబడటానికి కారణం గత పాలకులే అని,ఒక్కనాడైనా గిరిజన పక్షాన మాట్లాడని ఏకైక నాయకుడు రెడ్యా నాయక్ అన్నారు. పదేళ్లు పాలించిన నాటి ప్రభుత్వం కేవలం 2250 ఇల్లు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లో ఇచ్చారని,అది కూడా కొన్ని గ్రామాల్లో మాత్రమే అందించారని మిగతావి ఎందుకు ఇవ్వలేకపోయాన్నారు.పదేళ్ల పాటు ప్రజలకు ఏమి చేయని నాయకుడు నేడు ఏ అధికారం లేకుండా మున్సిపల్ వీడ్కోలు సమావేశానికి హాజరై ఉపన్యాసాలు ఇవ్వడం విడ్డూరంగా ఉందని, మతిస్థిమితం లేకుండా మాట్లాడితే ప్రజలు



మరోమారు గుణపాఠం చేబుతారన్నారు.

**పథకాల్లో పారదర్శకతే కాంగ్రెస్ లక్ష్యం..**

ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందించడానికి ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని, అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా నేడు నాలుగో హామీలు అమలు చేశామన్నారు.రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉన్నా సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో ప్రజా సంక్షేమాలను ఒక్కొక్కటిగా పట్టాలెక్కిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రూ.500కే సిలిండర్, 200యూనిట్ల ఉచిత కరెంటు,ఉచిత బస్సు, పథకాలు ప్రారంభించి నేడు మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామన్నారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని,అర్హులైన పేదవారు ప్రభుత్వకార్యాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధికి బాటలు..**

పదేళ్లుగా పాలనలో కనీసం 3వేల ఇండ్లు కూడా ఇవ్వకుండా గత పాలన కొనసాగిందని,ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి స్వార్థ ప్రయోజనాలు చూసుకున్న నాయకుడు నేడు తానే అన్ని చేశానని చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు.తాను చేసిన అభివృద్ధి మరిపెడ బస్టాండ్ ను చూస్తే సరిపోతుందని, ప్రజా అభ్యున్నతికి,ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి పని చేస్తుందన్నారు. అందులో భాగంగానే కురవికి రూ.160కోట్లతోఇంటిగ్రేటెడ్ పాఠశాల, డోర్నకల్ కు ఐటీఐ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, రానున్న రోజుల్లో డ్రైపోర్టుకు కృషి,మరిపెడకు వ్యవసాయ మార్కెట్,మునిసిఫ్ కోర్టు, సబ్ రిజిస్టార్ కార్యాలయం, వంద పడకల ఆస్పత్రిల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు.గతంలో ప్రచార ఆర్భాటాల పేరుతో శంకుస్థాపనలు చేసిన నాయకుడు కనీసం ఫైనాన్స్ క్లీయరెన్స్ కూడా తేలేదని, దీంతో అవి పూర్తిగా రద్దు కాగా మళ్లీ తాను ఎన్నికైయ్యాక వాటన్నిటికి తిరిగి ఫైనాన్స్ క్లీయరెన్స్ తీసుకురావటం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీరతామన్నారు.ఈ ప్రాంతాన్ని వాణిజ్య,విద్య, ఉపాధి కారిడార్ గా నిలిపేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులతో ఎల్లప్పుడు వారి శ్రేయస్సు కోరుతూ ముందుకు సాగుతానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, ఆర్డీవో జి.గణేష్,ప్రత్యేక అధికారి కిరణ్,తహసీల్దార్ డి.సైదులు,ఏవో వీరాసింగ్, ఎంపీడీవో విజయ,ఎంపీవో సోమ్లా నాయక్,ఏపీవో మంగమ్మ,ఆర్ఐ శరత్, కార్యదర్శులు లెనిన్, మధూకర్,యామిని,శైలెజ, హారిక,విజయకుమారి, శ్రీనివాస్,అశోక్,మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, మద్దోజు వెంకన్న,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,మెంచు అశోక్, గుండగాని వెంకన్న,సోమన్న, షేక్ యాకుబ్ పాషా, లూనావత్ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న,ఉల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు వెంకన్న,మద్దోజు మురళీకృష్ణ,యూత్ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షులు సురేష్,భూక్యా తండ కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పుల రామన్న నాయక్,జర్పుల కళ్యాణ్ నాయక్ సర్వర్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పథకం సాధించిన మంగళపల్లి శివకు ఘన సన్మానం.



పరకాల రూరల్ జనవరి 26 మేజర్ న్యూస్: పరకాల మండలం.లక్ష్మీపురం గ్రామానికి చెందిన మంగళపల్లి శివ సీఎం కప్ రాష్ట్రస్థాయిలో అథ్లెటిక్స్ డిస్కస్ త్రో లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించినందుకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శివ ని మరియు వారి తల్లిదండ్రులను పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఆటలలో కూడా రాణించాలని ఆటలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు .యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ప్రతిరోజు ఆటలు ఆడాలని ఏ ఆట ఇష్టమైతే ఆ ఆటలో ప్రతిభ కనబరచాలని యువత చెడు మార్గంలో నడవకూడదని యువతను ఉద్దేశించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిమహమ్మద్ రెహనా రిజ్వానా బేగం. లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ పల్లబోయిన సునీత శ్రీనివాస్ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ క్రాంతి కుమార్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు పుట్టరాజు మరియు గ్రామస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా భీమదేవరపల్లి తహసీల్దార్



భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ ఉత్తమ అధికారి అవార్డుకు ఎంపికయ్యారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, వరంగల్ మేయర్ గుండు సుధారాణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయనకు పలువురు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...
## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన
## తహసీల్దార్ భగవన్ రెడ్డి



మహబూబాబాద్ టౌన్, జనవరి 26, మేజర్ న్యూస్(సూర్య):భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో అధికారులు నాయబ్ తహశీల్దార్ నాగరాజు,పద్మావతి మండల గణాంకాల అధికారి భాగ్యశ్రీ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రసాద్ తధితరులు పాల్గొన్నారు..

## చర్లపల్లి గ్రామంలో సీజన్
## వన్ క్రికెట్ పోటీలు ముగింపు..
## విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన మాజీ
## సర్పంచ్ చాడ.



నడికుడ జనవరి 26 మేజర్ న్యూస్: నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో సీజన్ వన్ క్రికెట్ పోటీలు నేటితో ముగిసాయి. మొదటి బహుమతి పరకాల పట్టణ కేంద్రానికి చెందిన సి.ఎస్.ఐ కాలనీ యువత కైవసం చేసుకోవడం జరిగింది.రెండవ బహుమతి కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన యువత కైవసం చేసుకోవడం జరిగింది. గెలుపొందిన విజేతలకు చర్లపల్లి గ్రామం మాజి.సర్పంచ్. చాడ తిరుపతిరెడ్డి 20000 అక్షరాల 20 వేల రూపాయల నగదు మరియు సీల్డ్ అందజేయడం జరిగింది. రెండవ బహుమతి మాజీ ఎంపిటిసి గణపతి రెడ్డి పదివేల రూపాయలు నగదుగా మరియు సీల్డ్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికుడ మండల బిజెపి అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బండి యాదగిరి కాంగ్రెస్ నాయకులు నందికొండ వాసుదేవ రెడ్డి గోగుల సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి నారాయణ పాల్గొని మాన్ అఫ్ ద మ్యాచ్ బెస్ట్ బౌలర్ బెస్ట్ ఫీడర్ అవార్డులు బహుకరించినారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేస్తున్న చర్లపల్లి గ్రామ యూత్ క్రికెట్ అసోసియేషన్ వారు బండి కరుణాకర్ దూడ అనిల్ బండి శివ బండి శీను మరియు ముదిరాజ్ యూత్ అసోసియేషన్ వారు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది.

## మనసున్న మారాజు చిలువేరు సమ్మయ్య గౌడ్..

**కాటమయ్య గుడి నిర్మాణానికి భారీ విరాళం..**

**రూ.50,116 అందజేత...**

**విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మి గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేత...**





కేసముద్రం,జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, ఇంటికన్నె గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య (కంఠ మహేశ్వరుడి) గుడి నిర్మాణానికి గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.50,116 భారీ విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ఇంటికన్నె గౌడ సంఘం అధ్యక్షుడు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ..ఇంటికన్నె గ్రామంలో గౌడ కులస్తులు 5 గుంటల స్థలంలో శ్రీ కంఠమహేశ్వరుడి గుడి నిర్మించుకుంటున్న విషయం తన దగ్గరకు వెళ్లి తెలియజేయగానే సమ్మయ్య గౌడ్ ఒక గౌడ కులస్తుడిగా మహబూబా బాద్ గోపా డివిజన్ అధ్యక్షులుగా వెంటనే స్పందించి గుడి నిర్మాణం కొరకు 50,116 ఆర్థిక సహాయం అందించడం వారి గొప్ప ఔన్నత్యానికి నిదర్శనమని అన్నారు. మేము అడగగానే వెంటనే మమ్మల్ని ఆదరించి మాపై ప్రేమతో మా గౌడ కులస్తుల అభివృద్ధికి తోడ్పడుతూ మాకు అండగా నిలబడడమే కాకుండా ఇంతటి సహాయాన్ని అందించడం గర్వించదగ్గ విషయమనీ,మాకు భరోసా కల్పిస్తున్న వ్యక్తి  సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కి మా గౌడ సంఘం తరపున ఎల్లవేళలా అండదండలు ఉంటాయని,ఇటువంటి వ్యక్తినే ప్రజలు కావాలను కుంటున్నారని అన్నారు. అదేవిధంగా యూత్ అధ్యక్షులు నలమాస సందీప్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఎన్నో గుడి నిర్మాణాలకు  విరాళాలు అందజేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తి ఎలాంటి పదవులు లేకుండా మండలంలో ఏ గ్రామానికి చెందిన వారైనా వచ్చి అన్నా మాకు మీ సహాయం కావాలి అని అడగగానే ఏదో ఒక సహాయం రూపంలో విరాళాలు అందజేస్తున్న గొప్ప మనసున్న ప్రజల మనిషి, ప్రజా సేవకుడు, అందరివాడు చిలువేరు సమ్మయ్య గౌడ్ అని, అలాంటి వ్యక్తికి అన్ని వేళలా మాతోపాటు అందరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని కోరుకుంటూ మేము కూడా వారికి తోడుగా ఉంటామని, ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ సమ్మయ్య గౌడ్ ను మనసున్న మారాజు అని కొనియాడు చూ శాలువాతో సన్మానించారు. అదే విధంగా విగ్రహ ప్రతిష్టాపనకు సమ్మయ్య గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందజేసి తప్పకుండా హాజరవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంటికన్నే గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర కుమారస్వామి, కోశాధికారి కదిర రాజు, సభ్యులు గంధసిరి చిన్న మల్లయ్య, దొమ్మటి రాజు,కదిరి శీను,కోతి బాల జగన్ గౌడ్,నల మాస సందీప్, గంధసిరి వెంకటేష్, గంధసిరి మల్లేష్,వర్థిల్లి రాజు,చిర్ర ప్రభాకర్, అంబాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయుడు అంబేద్కర్



**- తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు,ఎంఓడిఓ వివేక్ రామ్**

**- - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**

**- - రెవెన్యూ, ఎంపిడిఓ,పోలీస్ కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరణ**

దంతాలపల్లి జనవరి26 (సూర్య)మేజర్ న్యూస్  మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యలయం ఎదుట చంద్ర రేజేశ్వర్ రావు,ఎంపిడిఓ వివేక్ రామ్,ఎస్సై పిల్లల రాజు మండలంలోని కేంద్రంలోని వారి వారి కార్యలయాల



ఎదుట  జాతీయ జెండాను ఎగురవేశారు జెండా ఆవిష్కరణ అనంతరం పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు,బ్రిటీష్ పాలన నుండి విముక్తి కోసం ప్రాణ త్యాగం చెయ్యడం తో స్వాతంత్రం లభించిందని వారి త్యాగాలను కొనియాడారు,భారత దేశానికి గొప్ప రాజ్యాంగం ను అందించిన మహాను బావుడు డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ అని తెలియ జేశారు,అన్ని వర్గాల ప్రజలకు అనుకులంగా గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఎంపీఓ అఫ్సర్ పాషా,ఆర్ ఐ నజీముద్దిన్ రెవెన్యూ సిబ్బంది,ఎంపిడిఓ అఫిస్

# దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాలలో ఘనంగా రిపబ్లిక్ డే




**- దేశభక్తితో విద్యార్థుల కళా ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి**

**- పాఠశాల కరస్పాండెంట్ మరియన్న**

**- చైర్పర్సన్ విజయ**

దంతాలపల్లి జనవరి26 (సూర్య మేజర్ న్యూస్ ):  సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా, దేశభక్తితో ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్ డే ప్రాముఖ్యతను తెలియజేసేందుకు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య



సమరయోధులకు నివాళులర్పించేందుకు పాఠశాల విద్యార్థులు ఆకట్టుకునే ర్యాలీ నిర్వహించారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్న ఈ ర్యాలీలో రంగురంగుల ఫ్లోట్లు, దేశభక్తి గీతాలు, రిపబ్లిక్ డే విశిష్టతను తెలిపే స్కిట్‌లు ప్రదర్శించారు. విద్యార్థులు స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం మరియు జాతీయ ఐక్యత యొక్క ప్రాముఖ్యత గురించి సందేశాలతో కూడిన ప్లకార్డులు మరియు బ్యానర్‌లను కూడా పట్టుకున్నారు.

పాఠశాల కరస్పాండెంట్ మరియన్న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం మరియు సమాజానికి దాని ప్రాముఖ్యతను తెలియజేయడం మాకు గర్వకారణం. ఈ ఊరేగింపును నిర్వహించడానికి మా విద్యార్థులు కృషి చేసారని మరియన్న గారు సభ ముఖాన తెలియచేశా

# దేశానికి గొప్ప రాజ్యాంగం అందించిన మహనీయుడు అంబేద్కర్



**- తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు, ఎంఓడిఓ వివేక్ రామ్**

**- దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**

**- - రెవెన్యూ, ఎంపిడిఓ,పోలీస్ కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరణ**

దంతాలపల్లి జనవరి26 (సూర్య)మేజర్ న్యూస్  మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు తహసీల్దార్ కార్యలయం ఎదుట చంద్ర రేజేశ్వర్ రావు,ఎంపిడిఓ వివేక్



రామ్,ఎస్సై పిల్లల రాజు మండలంలోని కేంద్రంలోని వారి వారి కార్యలయాల ఎదుట  జాతీయ జెండాను ఎగురవేశారు జెండా ఆవిష్కరణ అనంతరం పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు,బ్రిటీష్ పాలన నుండి విముక్తి కోసం ప్రాణ త్యాగం చెయ్యడం తో స్వాతంత్రం లభించిందని వారి త్యాగాలను కొనియాడారు,భారత దేశానికి గొప్ప రాజ్యాంగం ను అందించిన మహాను బావుడు డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ అని తెలియ జేశారు,అన్ని వర్గాల ప్రజలకు అనుకులంగా గొప్ప రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఎంపీఓ అఫ్సర్ పాషా,ఆర్ ఐ నజీముద్దిన్ రెవెన్యూ సిబ్బంది,ఎంపిడిఓ అఫిస్

## నేత్రపర్వంగాప్రభాతభేరిలో దర్శనమిచ్చిన 45 అడుగులత్రివర్ణ పతాకం

## ఘనంగా 76వగణతంత్ర దినోత్సవ వేడుకలు






నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) దేశభక్తుని చాటుకోవడానికి వయసుతో సంబంధం లేదనిచిన్నారి విద్యార్థులు నిరూపించారని పాఠశాలప్రధానోపాధ్యాయులువెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోనిబ్రాహ్మణ కొత్తపల్లి,నైనాలగ్రామలలో76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి,బ్రాహ్మణ కొత్త పెల్లి వీధులలోప్రభాతభేరిలో45 మంది విద్యార్థులు కలిసిమూడు రోజులు శ్రమించి45 అడుగుల జాతీయ పతాకాన్నినిర్మించి ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులువెంకటేష్,ఏవి సంజీవరావు లు మాట్లాడుతూగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరూ దేశభక్తిని చాటే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనిదేశభక్తిని చాటారని అన్నారు.విద్యార్థులు చేసిన జిమ్నాస్టిక్ ప్రదర్శనలకుగ్రామస్థుల నుండి విశేష స్పందన రావడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు శ్రీ సాయిప్రసాద్,సంపత్ కుమార్,అశోక్ కుమార్,యాకయ్య,అనిల్ కుమార్,అమ్మఆదర్శ పాఠశాల సభ్యులు,జెల్ల సోమయ్య,తాళ్ల సతీష్,మాదగాని సుమన్ ,విద్యార్థులుతల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.నైనాల ఎంపీయుపీఎస్ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందించేందుకుగాను గ్రామస్తులు చిర్ర శ్రీనివాస్ 7 వేల రూపాయలు,దండంపెల్లి వెంకట సాయిలు,కమ్మంపాటియాకన్న,ఆకుల అనిల్,పెరుమాండ్ల ప్రశాంత్,చెట్ల శ్రీనివాస్,యాసం వెంకన్న,ఆకుల యాకన్నఒక్కొక్కరు 1000ఇచ్చి దాతలుగా నిలిచారు.వీరిని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూగ్రామస్తుల సహకారం ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలఅభివృద్ధి పథంలోనడుస్తుందని అన్నారు.గ్రామస్తులు స్వచ్ఛందంగా విరాళాలు ఇవ్వడంఅభినందనీయమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య,రాంబాబు,రాజు,యాకూబ్,రాకేష్,రాజన్న,ఆఫీస్ సబార్డినేట్ సమ్రీన్ పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం.



నర్సంపేట,జనవరి26,మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మండలం పర్శనాయక్ తండాలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టత్మాక చేపట్టిన నాలుగు పథకాలు ప్రారంభోత్సవ సభ లో ముఖ్య అతిధిగా పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డులు. రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పత్రాలు లబ్దిదారులకు అందించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇంకా ఎవరైనా లబ్ధిదారుల పేరు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఈ యొక్క పథకాలు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేరు రాని వారు మళ్ళీ అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏమ్మార్వో. ఎంపీడీవో. ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో పేదల జీవన ప్రమాణాల పెంపు

**- పథకాలతో సామాజిక సమానత్వం**

**- ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమాలు**

**- ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్**



మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని,కాంగ్రెస్ అంటనే నమ్మకమని,పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటు పాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మండల నాయకులు కోట వెంకట్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,మెంచు అశోక్, గుండగాని వెంకన్న,సోమన్న, షేక్ యాకుబ్ పాషా,యూత్ అధ్యక్షుడు నరేష్,సర్వర్, తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి రీత్యా అవార్డులు అందుకున్న గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి ,హెడ్ కానిస్టేబుల్ పి బుచ్చయ్య,కానిస్టేబుల్ కె సుధాకర్,












గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివారం రోజున 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి గూడూరు స్టేషన్ సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ శ్రీ కె సుధాకర్ లను అవార్డులకు ఎంపిక చేయగా వాటిని వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి అంజన్ రావు చేతుల మీదుగా సిఐ ఎన్ బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె సుధాకర్ లు అవార్డు లు అందుకున్నారుఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీ అంజన్ రావు మాట్లాడుతూ ఒకే స్టేషన్ నుంచి ముగ్గురు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అవార్డుకు ఎంపిక కావటం అభినందనీయమని ప్రశంసించారు, అదేవిధంగా నడుస్తున్నటువంటి గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో చాలా యాక్టివ్ గా పని చేయాలని, పనిచేసి గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయిని పూర్తిగా నిర్మూలించాలని దిశ నిర్దేశం చేశారు.

# వాడవాడల మువ్వన్నెల జెండాల రేపరెపలు

## ప్రపంచం గర్వించే గొప్ప మహనీయుడు అంబెద్కర్

**వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి పి.వాహిని**

**- గున్నెపల్లిలో జెండాఎగరేసిన ఈ ఓ మురహరి దీక్షిత్**



దంతాలపల్లిజనవరి26 మండలం (సూర్య)మేజర్ న్యూస్ దంతాలపల్లి మండల కేంద్రంలో76 గణతంత్ర దినోత్సవ వేడుకలు దంతాలపల్లి రైతు వేదిక ఎదుట ఘనంగా నిర్వహించారు,మండల వ్యవసాయ శాఖ అధికారిని పి వాహిని జాతీయ జెండాను ఆవిష్కరించారు తదనంతరం ఆమె మాట్లాడుతు మాట్లాడుతూ ఈ రోజు ప్రతి ఒక్కరు రాజ్యాంగ పలాలు పొందుతున్నామంటే ఆగొప్ప రాజ్యాంగం ను నిర్మించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ గొప్పతనం అని అన్నారు,ఆయన దేశానికి చేసిన సేవ చాలా గొప్పదని కొనియాడారు,ప్రపంచం గర్వించే గొప్ప మహనీయుడు అంబెద్కర్ అని అన్నారు విద్యార్థులు,యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు,గున్నపల్లి రైతు వేదిక ఎదుట వ్యవసాయ విస్తరణ అధికారి మురహరి దీక్షిత్ జాతీయా జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ గొప్పతనాన్నీ కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ రిపిక శిరీష,ఉదయ్ రైతులు,పార్టీలైజర్ షాపుల యజమానులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**- మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలి**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో 76 గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్**



కమలాపూర్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య :- మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ సూచించారు. ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రిలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. 1949 నవంబర్ 26 రాజ్యాంగం ఆమోదించబడిన దానికి ఒక ప్రత్యేకత ఉండాలని 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా అంటరానితనం, కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ సమానత్వం లభించిందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవం భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు కలిగిన దేశమని ప్రజలు శాంతియుతంగా జీవనం కొనసాగిస్తున్నారంటే అది భారత రాజ్యాంగం కారణంగానేనని కొనియాడారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం వంటి ఆదర్శమైన అంశాలను రాబోయే తరాలకు చాటి చెప్పేలా ప్రతి ఒక్కరు అడుగు ముందుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్, వైద్యులు వరుణ్, రవి, భానుచందర్, అరుణ్ కుమార్ సిహెచ్సి, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రభుత్వ కార్యాలయాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

ధర్మసాగర్ జనవరి 26 ( మేజర్ న్యూస్)బీ ధర్మసాగర్ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సాధానందం, మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి కే అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్లో సీఐ ప్రవీణ్ కుమార్, ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్ జి గోపీనాథ్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రమేష్, పి ఎస్ సి ఎస్ కార్యాలయంలో చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల కోఆర్డినేటర్, ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి,లాల్ మొహమ్మద్, బొడ్డు ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు గుర్రపుప్రసాద్ మాజీ ప్రజా ప్రతినిధులు, సిపిఐ లో గ్రామ శాఖ కార్యదర్శి బట్టు మల్లయ్య, బిజెపి కార్యాలయంలో చిలక విజయరావు, ఆయా గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు మాట్లాడుతూ 76 సంవత్సరాల క్రితం రాజ్యాంగం రచించి జాతికి అంకితం చేసిన రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని గొప్పగా జరుపుకుంటామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అందరి సంక్షేమం, రిజర్వేషన్ల అమలు తదితర అంశాలపై కూలంకషంగా వివరించబడ్డాయని గుర్తు చేశారు. అంబేద్కర్ చే రచించబడ్డ రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా కొనియాడారు.

# వరంగల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ప్రతినిధి జనవరి26 మేజర్ న్యూస్ (సూర్య)గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకలనురాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ ఘనంగా నిర్వహించే వరంగల్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఓసిటీలోని క్యాంప్ ఆఫీస్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 దేశ ప్రజలందరికీ అత్యంత శుభదినమని అన్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లడంలో ప్రధాన భూమిక రాజ్యాంగానిదేనని మంత్రి సురేఖ అన్నారు. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిలపడంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే సర్వోత్కృష్టమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతల ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. ఈ శుభదినాన్ని పురస్కరించుకుని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించుకోవడం అత్యంత సంతోషాన్నిచ్చిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి,స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అధికారులకు అవార్డులు



**- పురస్కారం అందుకున్న మరిపెడ ఎస్సై బొలగాని సతీష్**

మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం విధుల్లో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులకు ఆదివారం ఉత్తమ సేవా పురస్కారాలు అందించింది.అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై బొలగాని సతీష్ గౌడ్ ప్రశంసా పత్రం అందుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బొలగాని సతీష్ కు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్,జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార్ సింగ్ ప్రశంసాపత్రం అవార్డును అందజేశారు. ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న బోలగాని సతీష్ గౌడ్ పై అధికారులకు తమ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మానవతా దృక్పథంతో చేసిన సేవలకు గానూ ఉత్తమ సేవా పురస్కారం అందించారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి

### ప్రధానోపాధ్యాయులు స్వరూప



నర్సంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని అని ప్రధానోపాధ్యాయులు స్వరూప అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామం జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేశారు ప్రధానోపాధ్యాయులు స్వరూప. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని మన పూర్వీకులు ఎంతో అనుభవ పూర్వకంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తయారు చేయడంతోనే మనం ప్రస్తుతం అన్ని ఫలాలను స్వేచ్ఛగా అనుభవించగలుగుతున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూచిపూడి నృత్య కళాకారిణి కాట్రగడ్డ హిమాన్ష చౌదరి పాల్గొన్నారు.హిమాన్ష చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండి చదువు నేర్పిన ఉపాధ్యాయులకి, తల్లితండ్రులకి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా అంగోతు శివ నందిని,పాఠశాల విద్యార్థుల నాట్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం పాఠశాల విద్యార్థులకి తమ ఫోటోతో ఉన్న క్యాలెండర్లని ప్రధానోపాధ్యాయులు స్వరూప విద్యార్థులకి అందచేశారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జిల్లెల్ల భవాని, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సరిత,ఉపాధ్యాయులు రమేష్,వేణు బాబు,అర్జున్,కరుణాకర్,రాజేశ్వరి, శ్రీలతశ్రీ,రేఖ,గ్రామస్తులు మోర్తాల గోపాల్ రావు,బెంబిరి మలహల్ రావు,బండి సారంగపాణి, పులగుల మాధవ రెడ్డి,రావుల బుచ్చయ్య,యువత ఎల్లబోయిన శివ,కొలువుల శివ,కొత్తపెల్లి కిరణ్,కావాటి రాకేష్,కావాటి అఖిల్,ఎల్లబోయిన ఓం ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న అధికారులు



తరిగొప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండలంలోని వాచ్య తండ గ్రామపంచాయతీని ప్రజా పాలన గ్రామసభ లో మండలంలో ఈ అమ్మ పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు దీనిలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ఆర్డర్స్ కాపీలను లబ్ధిదారులకు ఆదివారం రోజున తాహసిల్దార్ నాగేశ్వర చారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగం వివిధ అధికారులతో కలిసి ఆదివారం రోజున లబ్ధిదారులకు అందించారు కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్ రెడ్డి ఎంపీ ఓ మాలతి ఈసీ లింగయ్య వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నడికుడ మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









నడికుడ జనవరి 26 మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నడి కూడ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండా ఆవిష్కరించారు. నడికుడ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ జాతీయ జెండా ఆవిష్కరించారు రైతు వేదిక నందు మండల వ్యవసాయ శాఖ అధికారి చేసి జాతీయ జెండా ఆవిష్కరించారు పశు వైద్య ఆసుపత్రి ఎదుట డాక్టర్ శ్రీరామ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. నడికుడ బస్టాండ్ కూడాలి వద్ద బి ఆర్ ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చందు జాతీయ జెండా ఆవిష్కరించారు. బిజెపి ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద బిజెపి మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం నడికుడ మండల పరిధిలోని ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



### - అర్హులైన జాబితాలో పేర్లు రాకపోతే అధైర్య పడొద్దు

### - దేశరాజుపల్లి గ్రామంలో నాలుగు హామీ పథకాల ప్రారంభం

### - మండల స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి

కమలాపూర్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య :- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇదివరకే మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసింది. జనవరి 26 న నాలుగు పథకాలను అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అనుకున్నట్లు గానే ఆరు గ్యారెంటీలలో భాగంగా నాలుగు గ్యారెంటీలను ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలను కమలాపూర్ మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఎంపీడీవో గుండె బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామ్ రెడ్డి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశరాజు పల్లి గ్రామ ప్రజలు అదృష్టవంతులన్నారు. 645 మంది రైతులకు ఒక వెయ్యి 58 ఎకరాల భూమికి 63 లక్షల 50 వేల 697 రూపాయలను రైతు భరోసా పథకం కింద అందజేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ భూమి లేని వారు ఉపాధి హామీ 100 రోజుల పనులలో 20 రోజులు పని చేసిన వారిని 35 మంది ని గుర్తించి వారికి అర్హత పత్రాలను పంపిణీ చేస్తున్నామన్నారు. గ్రామంలో 127 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు కార్డులను అందజేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఇంటి స్థలము కలిగి ఉన్న 383 మందినీ గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను ఇవ్వడం జరుగుతుందన్నారు. పథకాలకు అర్హులై ఉండి లబ్ధిదారుల జాబితాలో పేరు రానివారు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో మరొకసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు పథకాలు అందేలా చూస్తామన్నారు. మండల ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ నాలుగు పథకాల గురించి వివరిస్తూ పైలెట్ ప్రాజెక్టు నా తీసుకున్న గ్రామాలలో మండలంలోని దేశరాజు పల్లి గ్రామం ఎంపిక అవడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ఎవరో కూడా దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం అప్పుల లో ఉన్నప్పటికీ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎవరి చేతివాటం లేకుండా పూర్తిస్థాయిలో పథకం అమలు అయ్యేలా కాంగ్రెస్ సైనికులుగా తమ వంతు పాత్ర పోషిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవి, డిప్యూటీ ఎమ్మార్వో శోభారాణి, మండల వ్యవసాయ అధికారి రాజు కుమార్, ఏపీఓ రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని అయిలయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, చరణ్ పటేల్, వంశీధర్ రావు, హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కేసముద్రం స్టేషన్ 9వ,వార్డులోని అంగన్ వాడి కేంద్రంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకం చేబూని ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బంగారు తల్లి, నూకల వర్ణిక యాదవ్...

## అన్నదాతకు అభయహస్తం సి డి ఆవిష్కరణ.




నర్సంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో అన్నదాతకు అభయహస్తం ఎనుమాముల మార్కెట్ మన అందరి నేస్తం అనే పాటల సిడినీ జిల్లా కలెక్టర్ సత్య శారద ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ తేజ మిర్చికి పెట్టింది పేరు అని మిర్చి పంటలో సాగు పద్ధతుల మేలుకువలు తెలుసుకొని రైతులు సేంద్రియ ఎరువులను వాడడం వల్ల అదే విధంగా రసాయనిక ఎరువులను తక్కువ వాడడం వల్ల ఎక్కువ దిగుబడి మరియు మిర్చి పంటలో నలుపు రంగు కావచ్చు ఫంగస్ లాంటి రోగాలు రాకుండా తాజా మిర్చిని అమ్మి రైతులు అధిక లాభాలు గడించవచ్చని అన్నారు. అదేవిధంగా ఎనుమాముల రైతన్నలను కన్నతల్లి లాగా చూసుకుంటుందని ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తలు పాటించి మిర్చిని అధికంగా పండించి లాభాలు పొందాలని ఈ పాట ద్వారా తెలియజేయడం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అని ఈ పాటల సీడీ రూపకల్పన చేసిన మార్కెట్ ఛాంబర్ ఆఫ్ ప్రెసిడెంట్ బొమ్మినేని రవీందర్ రెడ్డి మరియు ఆర్తి మిత్రబృందంనీ అభినందించారు. సహకారం అందించిన సమాచార పౌర సంబంధాల శాఖ మరియు తెలంగాణ సాంస్కృతిక సారథి, ఈ పాట రచయిత నెల్లుట్ల సుమన్ ,గాయకుడు జూపాక శివలను ప్రత్యేకంగా అభినందించారు జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమం లో ఆర్టికల్చర్ అధికారుల పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టుల బహూకరణ



శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలోని విద్యార్థులకు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కీ,,శే,,సామల వీరేశం జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ సామల బిక్షపతి పాఠశాలల్లోని విద్యార్థులందరికీ ఆదివారం టై బెల్టులను అందజేసినారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో కీ,,శే,,దిడ్డి సాంబయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు దిద్ది రమేష్ పాఠశాల విద్యార్థిని లందరికీ టైబెల్టులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రావు, శ్రీలత, అమ్మ పాఠశాల చైర్పర్సన్ లోకల్ బోయిన అనురాధ,మామిడి తిరుపతమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు,బాసని సుబ్రహ్మణ్యం, కుమారస్వామి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకుడు-తలవంపులు లేని నాయకుడు

### కాంగ్రెస్ పార్టీలో నిర్మాణాత్మక చురుకైన నాయకుడు

### కౌన్సిలర్ సాంబయ్య

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార

### ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు



నర్సంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట మున్సిపాలిటీ 22వ డివిజన్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా కౌన్సిలర్ విశిష్ట సేవలకు గుర్తింపుగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు 22 డివిజన్ ప్రజలు.ఇట్టి సన్మాన సభకు కొయ్యటి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్నరు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు. తక్కళ్ళపల్లి రవీందర్ రావు.మాట్లాడుతూ పదవులకు వన్నె తెచ్చే విధంగా నిస్వార్థం సేవకుడిగా 22వ డివిజన్ ప్రజల అభినందనలు పొందడం, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కౌన్సిలర్ గా ఎన్నికై ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని,డబ్బుల కొనమానం కాకుండా,తల వంపులు లేకుండా, బాధ్యతగా పరితపించే వ్యక్తిగా, అందరికి ఆదర్శ ప్రాయుడిగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. కౌన్సిలర్ గా నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆచరణలో రాజకీయ ఔన్నత్యం పునికి పుచ్చుకొని ప్రజలందరి మన్ననలు పొందారు సాంబయ్య అని అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సమపాలనలో అభివృద్ధి జరుగుతుందని ప్రారంభ ఘట్టం కూడా 22 వార్డులో ప్రారంభించడం శుభసూచికగా పార్టీ భావిస్తుందని, భవిష్యత్తుకు సాంబయ్య లాంటి ప్రతినిధులు ఉండాలని ప్రోత్సహించాలని ప్రజలను కోరారు, ఈ సందర్భంగా 22వ డివిజన్ మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, బాధ్యతహితంగా ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా అభివృద్ధికి పాటుపడ్డానని, వార్డులో ప్రజలందరు కుటుంబ సభ్యునిగా అక్కున చేర్చుకున్న తీరు ఎప్పటికీ మర్చిపోలేనిధనీ కన్నీటి పర్వంతమైనారు. అధికారం ఉన్న లేకున్నా నిరంతరం ప్రజా సేవలోనే కొనసాగుతానని ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ పేర్కొన్నారు తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం వార్డు ప్రజలు మహిళలు యువకులు విద్యార్థులు శాలువలతో సన్మానించి మెమొంటో అందించారు ఇట్టి సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, వేముల సారంగం గౌడ్, శ్రీనివాస్ ,కటారి ఉత్తమ్ కుమార్, వేముల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ఎగిరిన మువ్వల జెండా





తరిగొప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య తరిగొప్పుల మండల పరిధిలోని 15 గ్రామాలలో వాడవాడలో పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలు పోలీస్ స్టేషన్ వివిధ ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడి కేంద్రాల వద్ద 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలలో క్రీడలు నిర్వహించారు క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు తరిగొప్పుల తాహసిల్దార్ కార్యాలయంలో నాగేశ్వర చారి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు , ఎస్సై శ్రీదేవి ఎంపీడీవో దేవేందర్ అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొని జెండాలను ఆవిష్కరించారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



### - ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా

### ఆవిష్కరించిన అధికారులు



మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయాన్నే జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.సైదులు, స్పెషల్ అధికారి కిరణ్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే.నరేష్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ,వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ విజయ్ చంద్ర, ఏవో వీరాసింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఎల్లమ్మ, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ పావని, పలు కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్తులకు తహసీల్దార్ సైదులు నోట్ పుస్తకాలు అందించగా, సీనీయర్ జర్నలిస్టు శ్రీరంగం శ్రీనివాస్,మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ రియాజ్ పాషా విద్యార్థులకు అందించారు.ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మెన్ బుచ్చి రెడ్డి, కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,శ్రీను,రేఖ లలితా వెంకటేశ్వర్లు, భద్రయ్య, పానుగోతు సుజాతా వెంకన్న, బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీను, బానోతు కిషన్, బోడ హతిరాం,ఎడెల్లి పరశురాములు, భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి, కౌసల్య గణేష్,కో-ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు, షేక్ మక్సూద్, దేవరశెట్టి శ్రీలత లక్ష్మినారయణ, షేక్ ఖైరుణ్ హుస్సేన్, మునిసిపల్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శరత్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సోమ్లా నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు






శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఆఫీసులో ఎంపీడీవో ఫణీ చంద్ర, పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, గాంధీ చౌక్ వద్ద మాజీ సర్పంచ్ కందగట్ల రవి, బస్టాండ్ కూడలిలో పద్మశాలి యువసేన అధ్యక్షులు వద్దేపల్లి శ్రీనివాస్, రజక వాడలో నడి గొట్ట మొగిలి జెండా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మోషన్ కాలేజీలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

### భారత రాజ్యాంగాన్ని అమలు చేయడమే అంబేద్కర్ కు ఘనమైన నివాళి



హసన్పర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య). హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ లో ఆదివారం 76 వ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోషన్ ఐఐటి, నీట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచ దేశాలతో పోలిస్తే చాలా భిన్నమైన దేశం అని, భారతదేశంలో అనేక కులాలు, మతాలు, వర్ణ, వర్గ లింగ భేదాలకు అతీతంగా జీవిస్తారని, అలాంటి రాజ్యాంగం రాసిన డా. బి ఆర్.అంబేద్కర్ గారు భారత ప్రజల ఆరాధ్య పురుషుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా ఫ్యాకల్టీ అనూప్ కపూర్, సాయిల్ కత్యాల్, ప్రదీప్ పాఠక్, రామన్, సురేందర్, కాలేజీ స్టాఫ్ రాజు, సుమన్, రవీందర్, నాగరాజు, శ్రీకాంత్, శశి, శివ, అనిల్, అరుణ, శిల్ప, అర్చన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో ఎల్లవేళలా



### అర్జుల రమ సంపత్ రెడ్డి

### సొంత ఖర్చుతో విద్యార్థులకు బహుమతులు ప్రధానం

### విద్యార్థులకు 50 వేల ట్రాక్స్ షూట్

తరిగొప్పుల జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ అబ్దుల్ నాగారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యేలపాటి వెంకటరెడ్డి అధ్యక్షతన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల శ్రేయోభిలాషి, ఏపీసీడ్స్ మాజీ డైరెక్టర్, ప్రధాన దాత శ్రీ అర్జుల సంపత్ రెడ్డి ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి వారి సొంత ఖర్చులతో బహుమతులు, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరికీ 50 వేల విలువైన ట్రాక్ సూట్ అందించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికై ఎల్లవేళలా తోడుంటానని, పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండడం అభినందదాయకమని, జిల్లా స్థాయిలో నిర్వహించిన వివిధ రకాల పోటీలలో పాఠశాల ముందంజలో ఉండడం గ్రామానికి గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అభినందించారు అదేవిధంగా పాఠశాల అవసరాలకై ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, విద్యార్థుల ఉపన్యాసాలు, పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుంకరి పారిజాతం మరియు ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అర్జుల లక్ష్మి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వీరస్వామి ఉపాధ్యాయ బృందం సుదర్శన్ బాబు, సంతోష్ కుమార్, లిల్లీ మేరీ, ఖాదర్ పాషా, పైడిరాజు, మధు, సుజాత, స్వరూప, పెద్దన్న మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు. తహసిల్దార్ నాగరాజు, ఎస్ఐ సురేష్





నర్సింహులపేట జనవరి 26 సూర్యా మేజర్ న్యూస్. ఘనంగా76వ గణతంత్రవేడుకలు తహసిల్దార్, నాగరాజు ఎస్ఐ మాలోత్ సురేష్.

ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మాలోత్ సురేష్ ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగ రూపకల్పన కోసం ఆయన చేసిన కృషిని వివరించారు. కుల మతం భేదం లేకుండా భారతదేశ పౌరులంతా ఒక్కటేనని చాటి చెప్పిన ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే యువత నడవాలని చెప్పి దేశం పట్ల, రాష్ట్రం పట్ల సగౌరంతో మెలగాలని నేటి బాలలే రేపటి పౌరులని దేశాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి యువతకే ఉంటుందని యువత చెడు మార్గాలను వదిలేసి గౌరవంగా బతికే మార్గాలను ఎంచుకుని రాష్ట్రానికి,దేశానికి గొప్ప భవిష్యత్తును తీసుకురావాలని కోరారు. మన పెద్దల పోరాట పాటిమతోనే సుఖ సంతోషంగా జీవిస్తున్నామని ఆ పెద్దలకు శిరస్సు వంచి శ్రద్ధాంజలి కట్టించారు. ఏ మనిషి అయినా చిన్నతనం నుండి దేశభక్తిని అవలింబించుకోవాలని సూచించారు.( మొక్కై వంగనిది మానై వంగునా ) అని సామెతను తూచా తప్పకుండా యువతి యువకులు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గద్దల సంజీవ, ఏఎస్ఐ వెంకన్న, హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణ, బాలాజీ, సంతు నాయక్,రవీందర్, బీసీలు విజయ్, రమేష్, మహేష్, రమేష్, తదితరులు పోలీస్ సిబ్బంది, ఆర్ ఐ అఖిల్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు

### ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి




వేలేరు :జనవరి 26 సూర్య న్యూస్ రాష్ట్రంలోని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డిఅన్నారు. వేలేరు మండలం, శాలపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, మరియు ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు జంగా రాఘవ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏండ్ల కళను గౌరవ ముఖ్యమంత్రి రెడ్డి నెరవేర్చారని అన్నారు. నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజా పాలనలోకి అడుగులు పెట్టాం అన్నారు.. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన పాలన ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా పథకాలను అందజేస్తుందన్నారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మల్లయ్య,తహసీల్దార్ కోమి, ఎంపీడీఓ లక్ష్మి ప్రసన్న, ఎంపిఓ విమల, ఏ ఓ కవిత, వెటర్నరీ డాక్టర్ స్రవంతి, ఎస్ ఐ సురేష్, అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు..

## అంగన్వాడి సెంటర్లకు ఎస్సై గోవర్ధన్ కుర్చీలు బహుకరణ



హసన్పర్తి, జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండల కేంద్రంలోని 1, 4, 6 అంగన్వాడి సెంటర్లకు ఆదివారం ఆత్మకూర్ ఎస్సై తంగేల్లీ గోవర్ధన్ విద్యార్థులకు కుర్చీలు పలకలను బహుకరించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ.. అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలు పలకలు పంపిణీ చేయడం పట్ల ఎస్సై గోవర్ధన్ ను అభినందించారు. అంగన్వాడి సెంటర్ల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శీలం ఉమాదేవి, పెద్దమ్మ రజిని, ఎం. విమల, బి. కళావతి, ఆయాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ ను సన్మానించిన రజక సంఘం నాయకులు



శాయంపేట, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ ఇటీవల తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ గా బాసని చంద్రప్రకాష్ ఎన్నికై నందుకు ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ ను నియమించడం చాలా సంతోషకరమన్నారు. ఆయన గతంలో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ గా శాయంపేట గ్రామ సర్పంచ్ గా ఎన్నో సేవలను అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందగట్ల రవి, సామల రవీందర్, బాసని వెంకటపతి, పసునూటి రమేష్, బూర కుమారస్వామి,రజక సంఘ నాయకులు నడిగొట్టు సాంబయ్య, పైండ్ల రమేష్, కొత్తపెల్లి రవి, నడి కొట్టు సాంబయ్య, మొగిలి,రాజు, పున్నం సదానందం, అఖిల్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామసభలో అర్హులకు రేషన్ కార్డుల మంజూరి పత్రాలు అందజేత



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్( సూర్య ): ఆదివారం రోజున ప్రజా పాలనలో భాగంగా హనుమాన్ గ్రామపంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రైతు భరోసా నూతనంగా రేషన్ కార్డుల మంజూరి పత్రాలు అర్హులైన వారికి గ్రామ సభ ఏర్పాటు చేసి లాంచనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ కె శ్రీనివాసరావు ఎంపీడీవో వీరస్వామి,తహసీల్దార్ శ్వేత,అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ మాలిక్, ఎంపీ ఓ,డిటి అధికారులందరూ పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



మరిపెడ,జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర వ్యాప్తంగా పురపాలికల పాలకవర్గ కాల పరిమితి ముగియటంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం మునిసిపాలిటీ కార్యాలయాల్లో ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందని, అందులో భాగంగానే మరిపెడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొటో కాల్ ఉల్లంఘించారని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునిసిపల్ పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి అధికారికంగా స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించారన్నారు. అయితే ప్రొటో కాల్ ప్రకారం అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యే సమయంలో మాజీ ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరవటం, ప్రొటో కాల్ ఉల్లంఘిస్తూ ఎలాంటి పదవీ లేకుండా స్టేజీపై కూర్చొని ప్రసంఘించటం ఏమిటని ప్రశ్నించారు. పూర్తిగా పాలకవర్గం, అధికారుల వైఫల్యం వల్లే ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రా ప్రభుత్వాన్ని,కలెక్టర్ ను కోరారు. 40ఏళు అనుభవం ఉన్న మాజీకి ప్రోటోకాల్ విషయం తెలియపోవటం సిగ్గుచేటన్నారు. ఈ విషయమై కమిషనర్ వివరణ కోరగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగిందని.. అయితే మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవినాయక్ ఎమ్మెల్యే ప్రోటో కాల్ గురించి వివరించగా తాను మాట్లాడాతాను అని తెలిపారన్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు తెలియజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు,కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,కొంపెల్లి సురేందర్ రెడ్డి,ఖలీల్, ఖాదర్,గంధసిరి భిక్షపతి, ఉపేందర్,యాకుబ్, కొండం దశరథ,కుడితి నర్సింహారెడ్డి, గుండాగాని వెంకన్న, యాకుబ్,షాజీద్,అఫ్సర్, సత్తార్ పాషా,యాకుబ్ జానీ, బానోత్ నరేష్,మంగీలాల్, బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





వర్దన్నపేట. జనవరి26(మేజర్ న్యూస్ సూర్య)భారతదేశ రాజ్యాంగం చాలా గొప్పదని,ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకమని విద్యాసంస్థల నిర్వహకులు అన్నారు. వర్దన్నపేట పట్టణ శివారు కొండూరు క్రాస్ రోడ్డు వద్ద గల అల్ఫోర్స్ పాఠశాలలో దేశ ఔన్నత్యాన్ని మరియు జాతీయ నాయకుల త్యాగాలను చాటిచెప్పేలా నిర్వహించబడినటువంటి అల్ఫోర్స్ గణతంత్ర ఉత్సవ్ - 2025 వేడుకలకు హాజరై జాతీయ నాయకుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి ప్రసగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి నేడు ప్రపంచంలో ప్రత్యేకత సంతరించుకున్నదని మరియు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు నాంది అని తెలుపుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశ ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, వారి కఠోర శ్రమ మరియు నిరంతర కృషితో భారత రాజ్యాంగాన్ని అతి తక్కువ సమయంలో రూపొందించి ప్రపంచంలోనే మిగతా దేశాలకు ధీటుగా చేశారని కొనియాడారు. దేశంలోని ప్రజలందరికి అభివృద్ధి ఫలాలు అందేటట్టుగా మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు పరిచే విధంగా రాజ్యాంగాన్ని తయారు చేసి చరిత్ర పుటల్లో నిలిచిపోయినటువంటి మహనీయులు వారని తెలిపారు. భారతదేశ స్వతంత్రానికి ప్రాణాలను త్యాగం చేసి చరిత్రపుటల్లో నిలిచిపోయిన పోరాట యోధుల మార్గదర్శకాలను పాటించాలని మరియు వారు చూపెట్టినటువంటి మార్గంలో కొనసాగాలని తెలుపుతూ సమాజానికి హితంగా ఉండాలని సూచించారు.

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి,తెలంగాణ రాష్ట్ర రథసారధి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నో సాంఘీక సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తూ ప్రత్యేకంగా విద్య, వైద్య రంగాలకు ఎక్కువ నిధులను కేటాయిస్తూ మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన పయనింపజేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలుపుతున్నారని కొనియాడారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి భారతావని గొప్ప అవని, "వినరా వినరా సోదర - భారతదేశం అద్భుతాలు", "భారత దేశ సంస్కృతి వైభవ్" నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 150 మంది విద్యార్థులు వివిధ దేశనాయకుల వేశధారణలో విచ్చేసి ప్రాంగణానికి మరింత వన్నె తెచ్చారు. విద్యార్థులు చేసిన "భారత్ మాతాకి జై", "హమారా భారత్ - శ్రేష్ట్ భారత్ - స్వచ్ భారత్", "మహాత్మాగాంధీకి జై", "రాజ్యాంగ పితామహుడు 3 " నినాదాలు - దేశభక్తిని చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో కళాశాలల, పాఠశాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### - కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



కమలాపూర్ జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య :- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది. పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో టపాసులు పేల్చి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల నిర్విరామ పోరాటానికి దక్కిన అరుదైన గౌరవమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ, జిల్లా నాయకులు రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ మాదిగ, నదునూరి ప్రసాద్ మాదిగ, రాజుకుమార్ మాదిగ, మాట్ల వెంకటేశం మాదిగ, ఆకునూరి సాంబయ్య మాదిగ, జూపాక ఇస్తారి మాదిగ, చిలువేరు రవి మాదిగ, ఎల్కటి అనిల్ మాదిగ, పుల్ల కొమరయ్య మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, పుల్ల శోభన్ మాదిగ, పుల్ల శ్రీనివాస్ మాదిగ, అంకిళ్ల రాజమల్లు మాదిగ, బీసీ సంఘం నాయకులు మౌటం కుమారస్వామి, చరణ్ పటేల్, బొల్లం రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కేసముద్రం, కేసముద్రం స్టేషన్ 9వ, వార్డు లోని అంగన్ వాడీ కేంద్రంలో ఆదివారం 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడి టీచర్ రాజమణి జాతీయ పతాకం ఆవిష్కరించగా కార్యక్రమంలో నాగనబోయిన సునితావెంకటేశ్వర్లు, వూరుగొండ శాంత, దొడ్డ అనసూర్య, మహమ్మద్ రజియా, బానోత్ రోహిణి తోపాటు ఆయా అరుణ పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలలో ఉత్తమఅధికారిగా అవార్డు పొందినఎస్సై చిర్ర రమేష్ బాబు



నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ జిల్లాఅత్యుత్తమ సేవలందించినందుకు ఉత్తమ అధికారిగాగుర్తింపు పొంది శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలోప్రభుత్వ విప్పు రామచంద్రనాయక్,ఎమ్మెల్యేభూక్య మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా నెల్లికుదురుఎస్సైసిహెచ్ రమేష్ బాబు అవార్డు అందుకున్నారు.అనంతరం ఎస్సై మాట్లాడుతూ తన కర్తవ్యం నిర్వహణలో ఎటువంటిప్రలోభాలకు తావు ఇవ్వనని,ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరికి తన సేవలను అందిస్తాననిఅన్నారు.

## ప్రభుత్వం అందించేసంక్షేమ పథకాలను అర్హులకు చేరవేస్తాం

## .ప్రత్యేక అధికారి మరియన్న



నెల్లికుదురు జనవరి 26 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు సంక్షేమ పథకాలను ఆదివారం మండలంలోని హేమ్లతండాలో మండల ప్రత్యేక అధికారి మరియన్న అధ్యక్షతనముఖ్యమంత్రిరాష్ట్ర ప్రజలను ఉద్దేశించి చేస్తున్న సంక్షేమ పథకాలను ఎల్ఈడీలోప్రచురింపజేసి,తహసిల్దార్ రాజు,ఎంపీడీవో బాలరాజుప్రజల మీదుగా సంక్షేమ పథకాల జారీని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అభ్యంతరాలు లేకుండా అర్హులందరికీ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామనిప్రజలకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోఎంపీ ఓ పద్మ,ఏ ఓ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి చందన,పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# ప్రారంభమైన సంక్షేమ పథకాలు

## ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందించిన అధికారులు

భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల పంపిణీ కార్యక్రమం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి గ్రామంలో నిర్వహించారు. ముందుగా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. భీమదేవరపల్లి గ్రామంలో రైతు భరోసా 456, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 64, రేషన్ కార్డులు 288, ఇందిరమ్మ ఇండ్లు 199 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. 4 పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాలో అధికారులు నేటి నుండి మార్పులు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల



ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఏపీవో కుమారస్వామి, వ్యవసాయ అధికారిని పద్మ, ఎంపీఓ నాగరాజు, ఎంఈఓ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తాం

### మొదటి ఏడాదిలోనే 58 వేల ఉద్యోగాలు

### పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలి

### డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్

నర్సింహులపేట,జనవరి26 సూర్య మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తాం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలి. ప్రజల మీద భారం వేయకుండా ఇచ్చిన హామీలో భాగంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.ఆదివారం మండలలోని వంతడపల గ్రామంలో పైలెట్ పథకంలో భాగంగా అర్హులైన 64 మందికి ఆత్మీయ భరోసా,705 రైతు భరోసా,40 మందికి రేషన్ కార్డులు,106మందికి ఇండ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు.పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందాలని ఇందిరమ్మ ఇండ్లు రానివారు బాధపడాల్సిన అవసరం లేదని ఇది నిరంతర ప్రక్రియని మరోసారి ఇస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియోల ద్వారా ప్రజలకు వినిపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పథకం ప్రజలకు అందుతుందని కొంత సమయం జాప్యం అయినా



ప్రజలకు న్యాయం జరుగుతుందని తేల్చి చెప్పారు.సొంతింటి కల సహకారం చేసిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని గత ప్రభుత్వం 7వేల కోట్లు అప్పులు చేసిందని వాటిని తీర్చుకుంటూ మరికొన్ని కొత్త పథకాలతో ప్రభుత్వం ముందుకు రాబోతుందని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నారని తెలియజేశారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో గణేష్,మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్,తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో మాధవి,ఎంపిఓ యాకయ్య,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్ యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్, నరసింహుల పేట గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

### కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్ రావు

### 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న గుండవరం

### గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



భీమదేవరపల్లి, జనవరి 26(మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కావేరి సీడ్స్ అధినేత గుండవరం భాస్కర్ రావు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవధానుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి తాను పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. పిల్లలు ఆంగ్ల భాషలో చేసిన ఉపన్యాసాలను ఆయనకు ఆనందాన్నిచ్చాయని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు పలువురుని అలరించాయి. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు భాస్కరరావు చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఐడి కార్డులు బహుకరణ



వెంకటాపూర్(రామప్ప) జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య:ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రం లోని జడ్పీ హై స్కూల్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పూర్వ విద్యార్థి మిల్కూరి యుగేందర్ ఐడి కార్డులను బహుకరించారు.విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన మిల్కూరి యుగేందర్ ను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫరీనా బేగం,పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల విద్యకు చేయూతనందించుటకు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఊరి బడులను ఉన్నతంగా మలచుటకు పూర్వ విద్యార్థులు,దాతలు, బడి అభివృద్ధి మనందరి బాధ్యత అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.

## మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డుతో తగిన గుర్తింపు లభించింది ఆదివాసి తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు : గుర్రం రఘు



గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి ప్రజా ఉద్యమాలకే ఒక దిక్సూచిలా ఏ సామాజిక సమస్యైనా సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సుదీర్ఘ కాలంగా అలుపెరగని పోరాటం చేస్తున్న మంద కృష్ణ కు పద్మ శ్రీ అవార్డు రావడం సంతోషకరమని ఆదివాసి తోటి తెగ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం రఘు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ అనే అంశంతో అందరికీ తెలిసిన మంద కృష్ణ మాదిగ తన ఎజెండా అయిన వర్గీకరణ అనే అంశాన్ని అనేకసార్లు పక్కనబెట్టాడని,వృద్ధుల,వికలాంగుల పింఛన్ల పెంపుకోసం చేసిన పోరాటం,గుండె జబ్బు పిల్లలకు ప్రభుత్వమే వైద్యం చేయాలని డిమాండ్ చేశాడని అన్నారు.తెలంగాణ జిందా తిలిస్మాత్ రోజుల్లో గీతారెడ్డి (మాల కులానికి ) కర్రు కాల్చి వాత పెట్టాలని కోదండరాం అంటే మొత్తం తెలంగాణకు ఉద్యమానికి నాయకుడు అనుకునే ఆయనతోనే (కోదండరాం తోనే) క్షమాపణ చెప్పించాడని,నక్సలైట్ల అంతిమయాత్రల్లో రాజ్యాన్ని ధిక్కరించి పాల్గొన్నారని అన్నారు.గుండె జబ్బు పిల్లలకోసం పోరాటం చేయకపోతే ఆరోగ్య శ్రీ అనే ఆలోచన వచ్చేది కాదని" అసెంబ్లీలో నాటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డే ఒప్పుకున్నాడని తెలిపారు.తెలంగాణ ఉద్యమ కాలంలో చెరుకు సుధాకర్ మీద పీడీ యాక్ట్ పెడితే టీఆర్ఎస్ కన్నా ఎక్కువ దండోరానే సభలు పెట్టి,విమలక్కగా అందరికీ తెలిసిన అరుణోదయ విమలను జైల్లో పెట్టినప్పుడు సభలు దండోరా నిర్వహించి,మిగతా కులాలతోనూ, హక్కుల సంఘాలతోనూ కలిసి నడవడం ద్వారా వర్గీకరణ అనే ప్రజాస్వామిక అంశానికి మద్దతు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

## నల్లబెల్లి లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థులకు భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలను పంపిణీ చేసిన జక్కి శ్రీకాంత్



వర్ధన్నపేట.జనవరి26(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు అనంతరం జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు జరిగిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం మనందరి గర్వకారమని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించి ప్రజలకు సమాన హక్కులను స్వేచ్ఛను సంపాదించి గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పరిపాలన వ్యవస్థను రూపొందించినటువంటి గొప్ప నాయకుడని అలాంటి గొప్ప రాజ్యాంగాన్ని మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను తెలిసేలా ప్రచారం చేయాలని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ఫోటోలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట.జనవరి26(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ

76 సంవత్సరాల భారతదేశ చరిత్రలో భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం భారతదేశం యొక్క గర్వంగా భావించాలి. పీడిత ప్రాంతాలు ఎన్నో పోరాటాలను ఎదుర్కొని ఎందరో మహానీయుల ప్రాణ త్యాగాల వల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం రావడం ఒకెత్తయితే వచ్చిన భారతదేశ స్వాతంత్రాన్ని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే కేవలం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పుణ్యమే.. 1950 జనవరి 26ను భారత రాజ్యాంగ ఆవిర్భావం ఆమోదం పొందిన దినంగా ఆచరిస్తున్న తరుణంలో గణతంత్ర దినోత్సవమే రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవంగా పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని దేశ ప్రజలు గమనించాలి. 35 సంవత్సరాల పోలీసు వృత్తిలో జాతీయ జెండాను ఎగరవేయడం పోలీస్ యూనిఫాంలోని గర్వాన్ని ప్రదర్శిస్తున్నట్లు భావించేవాడిని జాతీయ జెండా యొక్క గౌరవాన్ని భారతదేశం క్రమశిక్షణతో గౌరవిస్తూ కొనియాడడం భారత రాజ్యాంగం యొక్క ప్రభావమే భారతదేశం సంపన్న దేశాలలో ఒకటిగా పేరుగాంచడానికి ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్న భారత రాజ్యాంగాన్ని గణతంత్ర దినోత్సవం వేదికలుగా వేడుకలు జరుపుకోవాలి. ప్రాణత్యాగాలతో బ్రిటిష్ పాలకుల చేతిలో నుండి భారతదేశాన్ని రక్షించుకోగలిగినప్పుడు ఏలాంటి పరిస్థితులు దేశంలో నెలకొల్పబడినాయో దేశ ప్రజలమైన మనమందరము దేశ ప్రజలమైన మనమందరం గుర్తుకు తెచ్చుకోవాలి. భారత రాజ్యాంగం అనగానే చిన్న చూపుగా భావిస్తున్న మేధావులకు ప్రపంచ దేశాలు భారత రాజ్యాంగాన్ని ఆదర్శంగా తీసుకోవడం ఎట్టి పరిస్థితుల్లో మర్చిపోవద్దు. గణతంత్ర దినోత్సవం సాక్షిగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రతిపక్షాలు ఐక్యవేదికలుగా జాతీయ జెండాను ఎగురవేస్తూ గణతంత్ర దినోత్సవాలను ఎంత ఘనంగా నిర్వహిస్తున్నామో రాజ్యాంగ పీఠికను చదువుతూ భారత రాజ్యాంగాన్ని అంతే గౌరవించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తెలంగాణ రాష్ట్రంలో భారత రాజ్యాంగానికి ఎనలేని గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అవలంబిస్తూ ,ప్రదర్శిస్తున్న ప్రజా పాలనలోని సామాజిక పరిపాలనే దానికి నిదర్శనం. అదే తెలంగాణ ప్రజలకు అనుకున్న స్థాయిలో మేలు చేకూర్చి పెడుతుందని రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన శాసనసభ్యునిగా బలంగా విశ్వసిస్తున్నాను. పోలీస్ ఉన్నతాధికారిగా మూడున్నర దశాబ్దాల పాటు ప్రజాసేవకు వృత్తిపరమైన కట్టుబాటును కొనసాగించి అన్ని ప్రాంతాల ప్రజల మెప్పును పొందుకోవడం కోసం ఎంతైతే శ్రమ పడ్డానో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాసనసభ్యునిగా వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అంతకన్నా ఎక్కువగా శ్రమ పడుతున్నాను. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ సిరిసంపదలను దోచుకొని ప్రజాస్వామ్య విలువలను దుర్లభం చేసిన ప్రజా నాయకులు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శల పాలు చేస్తూ ప్రజా సంక్షేమ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తూ ప్రజలకు మేలు జరగకుండా అడ్డుపడుతుండడం ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులుగా భావించాలి. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ సామాన్య ప్రజలను అక్కున చేర్చుకొని ఆదుకోవడంలో కనపరుస్తున్న చొరవ భారత దేశవ్యాప్తంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం కనపరచడం లేదని శాసనసభ్యునిగా గర్వంగా చెప్పగలను. గ్రామ గ్రామాన పేద ప్రజలను ఆదుకోవడం కోసం అత్యధిక సంఖ్యలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని గడపగడపనా సేవలందిస్తున్నాను. ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం గతంలో ప్రజాస్వామ్యాన్ని అణిచివేసిన ప్రభుత్వాలు భావ స్వేచ్ఛ ప్రకటనను పూర్తిగా నిర్బంధించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు, ప్రతిపక్షాల భావనకు హక్కులు కల్పిస్తూ స్వేచ్ఛగా మాట్లాడుకునే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించడం అనేది అలుసుగా తీసుకొని ప్రభుత్వంపై వ్యతిరేక శక్తులుగా ఏర్పడి ప్రజాపాలనకు అడ్డుపడుతూ ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును జరగనివ్వకుండా ప్రజల నోటికాడబుక్కను ఎగరగొట్టడం ఎంతవరకు నిజాయితో కుట్రలు పన్నుతున్న నేతలు ఆత్మ పరీక్ష చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుళ్ళు కుంటున్నాయి. పది సంవత్సరాలు ప్రజలు ప్రభుత్వ ఏలుబడికి అవకాశమిస్తే తెలంగాణ రాష్ట్ర సిరిసంపదలను దోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అప్పుల భారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి కట్టబెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని ఆనందపడుతున్న క్షణాల్లో తెలంగాణ రాష్ట్రం అప్పుల భారం అట్టి ఆనందాన్ని పట్టుమని రోజులు కూడా ఉండనివ్వలేదు. తెలంగాణ రాష్ట్రాన్ని 2014లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గౌరవించినందునే 1200 మంది తెలంగాణ విద్యార్థి మేధావి వాదుల బలిదానాలను గౌరవించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసారు. రైతు రుణమాఫీ, దేశ చరిత్ర, రైతు భరోసా దేశ చరిత్ర, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశ చరిత్ర, ఇందిరా మహిళ శక్తి వడ్డీ లేని రుణాలు దేశ చరిత్ర, మహిళా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం దేశ చరిత్ర, 500 గ్యాస్ సిలిండర్ దేశ చరిత్ర, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ దేశ చరిత్ర, 13నెలల కాలంలో 62,000 ఉద్యోగాలు భారతదేశ వ్యాప్తంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేపట్టిన దాఖలాలు లేవు. తెల్ల రేషన్ కార్డుల జాబితాలో పారదర్శకంగా న్యాయం జరగాలనే విధంగా అనర్హులను తొలగించి అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు చేయడం వల్ల అత్యధిక సంఖ్యలో ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాల అమలును అధిక సంఖ్యలో చేసి చూపించగలము. 76వ గణతంత్ర దినోత్సవం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన నాలుగు పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను విడుదల చేయడంతో పాటు కొత్తరేషాన్ కారుల మంజూరుకు శ్రీకారం చుడుతున్నాము. ప్రజాస్వామ్య విలువలకు కష్టపడి పనిచేస్తున్న కాంగ్రెస్ నేతలను విమర్శిస్తూ ప్రతిపక్షాలు పలుచనకావొద్దు. ప్రజలకు మేలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శకులు బురద చల్లడం వల్ల ప్రజలకు మేలు చేయడం పోయి కీడు చేసిన వాళ్ల అవుతారని ఇకనైనా గుర్తించండి జాతీయ జెండాను ఎగరవేస్తున్న ప్రతిపక్షాలు ప్రజాపాలన అవలంబిస్తున్న అభివృద్ధి సంక్షేమాలను మనస్ఫూర్తిగా అభినందిస్తూ గుర్తించి స్వతహాగా హిత బోధకులు కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు పాటుపడుతూనే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధపడతామని గర్వంగా తెలియజేస్తూ ఏది తప్పు చెప్పిన గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ ఆవిర్భావం గణతంత్ర దినోత్సవమన్నది ముమ్మాటికి నిజమైన సంగతిని తెలుసుకొని తెలంగాణ సమాజం ప్రభావితం అవడంతోపాటు భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలని బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను అన్నారు.....అనంతరం మేర సంఘం భవనం నందు సంఘం వారు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ని ఆవిష్కరించారు....ఈ ఆవిష్కరించిన కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలో పాల్గొన్న గోనె మల్లారెడ్డి

గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార భారతి ద్వారా ఆహ్వానం అందడంతో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నానని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ,రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రజలకు అభివాదం చేస్తూ దేశ సంపదలో విదేశీయులు మన దేశంపై యుద్ధానికి వచ్చినప్పుడు ఏ విధంగా సిద్ధంగా ఉండాలని, యుద్ధానికి సంబంధించిన పరికరాలను ప్రదర్శిస్తూ బ్రిటిష్ వారిని పారాద్రోలి,నాట్యాలను చూపిస్తూ ప్రదర్శించారని తెలిపారు.అనంతరం ప్రసార భారతి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్రప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో గంగదేవిపల్లి గ్రామం సాధించిన విజయాలను వివరించినట్లు గొనే మల్లా రెడ్డి తెలిపారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ మంకీ బాత్ ప్రోగ్రాంలో గంగదేవిపల్లి గ్రామం గురించి మూడుసార్లు ప్రస్తావించిన విషయాలను,అదేవిధంగా ప్రిన్సిపాల్ సెక్రెటరీతో ఏర్పాటుచేసిన సమావేశంలో గంగదేవిపల్లి డాక్యుమెంటరీ ఫిల్మ్ ప్రదర్శనను,మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ



సందర్భంగా గ్రామ ప్రజలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించినట్లు ఆయన తెలిపారు.

## వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నల్లెల్ల దంపతులు



పరకాల జనవరి 26 మేజర్ న్యూస్: పరకాల పురపాలక సంఘం ఏడో వార్డు పరిధిలో ఏడో వార్డు కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ ఐదు సంవత్సరాలుగా వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసి ఐదు సంవత్సరాలు ప్రజల ఆదరాభిమానాలు పొందారు. పదవి చివరి రోజు ఆదివారం పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ సహకారంతో ఏడో వార్డు పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం మున్సిపల్ సాధారణ నిధులతో కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాలలో ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్ పర్సన్ సహకారంతో ఏడవ వార్డు సీతారాంపురంలో మరియు పరకాల సాయి నగర్ కాలనీలో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగింది దాదాపు పనుల్లో దాదాపు కోటి రూపాయల వరకు పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది ఇటీవల ఎమ్మెల్యే మా వార్డుకు కోటి రూపాయల నిధులు ప్రకటించడం జరిగినది చైర్మన్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వార్డు ప్రజల సంక్షేమమే మా లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడప వసంత



సత్యం మాజీ సర్పంచి బుర్ర రాజమౌళి మాజీ వార్డ్ మెంబర్ గోపు ప్రభాకర్ అడప వినయ్ గోపు బిక్షపతి గోపు రమేష్ గోపు తిరుపతి తడక విక్రం వార్డు ప్రజలు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## సీతానగరం, జాటోత్ హెమ్లా తండా, కొమ్ములవంచ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు






### ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన..
### ముఖ్య అతిథులచే విజేతలకు బహుమతుల ప్రధానం..
### - ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ జన్ను రాజమౌళి

గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్( సూర్య ):76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గూడూరు మండలం సీతానగరం, జాటోత్ హేమ్లా తండా,కొమ్ములవంచ పాఠశాల్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు ,విధులు, బాధ్యతలను గౌరవించాలని, భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం ను డా బి ఆర్ అంబేద్కర్ అందించారని అన్నారు. అనంతరం జాటోత్ హెమ్లా తండా ప్రధానోపాధ్యాయులు జన్ను రాజ మౌళి ,మడత శ్రీనివాస్ లు సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలో నే భారత రాజ్యాంగం విలువలను అందిపుచ్చుకోవాలని,ప్రతి పౌరుడు దేశం గర్వించే స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తేవాలని అన్నారు. ఈ వేడుకల్లో 4వ తరగతి విద్యార్థిని చెరుకు నిహారిక భరత మాత వేషాధారణలో అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులచే బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ములవంచ ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్, జాటోత్ హెమ్లా తండా ప్రధానోపాధ్యాయులు జన్ను రాజమౌళి ,అంగన్ వాడి టీచర్ శ్రీలత,లక్ష్మి,పంచాయతీ సెక్రటరీ దేవా,ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామ పెద్దలు మేడ బుచ్చి రాములు,మొగలగాని రాజయ్య,ఆకుల రాజేశ్,తాటి సురేష్,రఘు, ఎండీ .ఆజాం, వాసం కోటయ్య, దేవేందర్, చెరుకు సంపూర్ణ,చింతల రేణుక, బీమోజు నాగమణి, తాటి వీరమ్మ, జాటోత్ సేవ్య,జగన్, వాగ్య,లక్ష్మి, సంధ్య,ఈర్య,గ్రామ సిబ్బంది రాజు,సునీల్లు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి

గీసుగొండ జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శాయంపేట హవేలీ గ్రామంలో నీటి సంపులో పడి(6సం) బాలుడు మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లికి చెందిన వేలు శుభశ్రీ తన భర్త మరణించడంతో తన కుమారుడు శివ ఆదిత్య తో కలిసి తల్లి గారి ఊరు శాయంపేటలో ఉంటున్నారు. కుమారుడికి ఆట వస్తువులు ఇచ్చి తను స్నానానికి వెళ్లి వచ్చేసరికి తన కొడుకు కనిపించలేదని,చుట్టుపక్కల వెతకగా ఇంటి పక్కన గల నీటి సంపులో పడి చనిపోయాడని వేలు శుభశ్రీ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసినట్లు గీసుగొండ సీఐ ఏ.మహేందర్ తెలిపారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



వెంకటాపురం నూగూరు జనవరి 26 సూర్య మేజర్ న్యూస్ వెంకటాపురంమండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణ వద్ద గల ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పాల్గొని జెండాను ఎగురవేసి ప్రజలకు 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ భారత దేశంలో బ్రిటన్ పరిపాలన వ్యవస్థను మూలన పడేసి మన దేశానికి ప్రత్యేక రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు నేడు అని 1950 జనవరి 26 న సర్వ సత్తాక సార్వభౌమాధికారం దేశ ప్రజలకు అందించిన రోజు అని అన్నారు. భారత దేశంలో మొగలుల, బ్రిటిషర్ల పాలన తర్వాత మనకంటూ స్వయంగా పరిపాలన ఏర్పాటు చేసుకున్న రోజు అని అన్నారు. భారత దేశంలోని ప్రజలకు సమాన హక్కులు లభించిన రోజు అని అన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, లింగ విబేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వం ఏర్పడిన రోజు అని, భారత దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ వలనే దేశానికి స్వాతంత్ర్యం మరియు గణతంత్రం లభించాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## వెంకటాపూర్ మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు





వెంకటాపూర్(రామప్ప) జనవరి 26 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఉదయం 8 గంటలకు ఎస్సై జక్కుల సతీష్, మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8-30 గంటలకు ఎంపిడిఓ మూడ్ రాజు,మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు మండల తహశీల్దార్ గిరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ప్రజలకు 76 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ,సీనియర్ అసిస్టెంట్,జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెంకటాపూర్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ ఏఈ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ సాంబరాజు, ఎస్ఎల్ఐ గుర్రం ఉదయ భాస్కర్, లైన్ మెన్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన చల్లా లింగారెడ్డి వేం శ్రీనివాస్ రెడ్డి



గూడూరు జనవరి 26 మేజర్ న్యూస్ (సూర్య ) మండలంలోని పాటిమీది తండా గ్రామపంచాయతీ చెందిన రాకేష్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయనిది అప్లై చేసుకోగా సహాయ నిధి నుండి 1,35,000/- వేల రూపాయలు మంజూరు కాగా చెక్కులను తెలంగాణ ప్రభుత్వం ముఖ్య మంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి ఆదేశాలతో ఆదివారం రోజున చల్ల లింగారెడ్డి వేం శ్రీనివాసరెడ్డి చెక్కును ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

## ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉంది

## గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్

## మోడల్ స్కూల్ విద్యార్థులకు రూ.20 వేల విలువైన బహుమతులు బహుకరించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్



కేసముద్రం,జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): నేటి విద్యార్థులే భావి భారత పౌరులు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.మండలంలోని కల్వల మోడల్ స్కూల్ నందు ఆదివారం 76వ,గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులు గా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, చదువుకు ధనిక,పేద వ్యత్యాసం లేదని, లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడకుండా ప్రతి సబ్జెక్టు పై ఇష్టం పెంచుకొని చదివితే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా సాధించవచ్చు అని అన్నారు.రిపబ్లిక్ దినోత్సవం పురస్కరించు కొని పాఠశాలలో నిర్వహించిన క్రీడలు,వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నా సొంత ఖర్చులతో రూ.20 వేలతో షీల్డులు తయారుచేసి మీకు బహుమతిగా అందజేస్తున్నానని, అలాగే రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.10,116 చొప్పున బహుమతిగా అంద జేస్తానని సమ్మయ్య గౌడ్ సభాముఖంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు, పిచ్చయ్య, గండి శ్రీనివాస్, పెరు మాండ్ల ఎల్లగౌడ్, అశోక్, పెద్దగాని రవి,ఆటో యూనియన్ నాయకులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





## అర్హులందరికీ సంక్షేమ పథకాల సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి

కేసముద్రం,జనవరి 26, మేజర్ న్యూస్ (సూర్య): నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని గాంధీపురం గ్రామంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్,పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి సంక్షేమ పథకాలను ప్రారంభించి,లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అన్నారు.అదేవిధంగా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని,ఇందులో ఎటువంటి పైరవీలకు, అవినీతి జరగడానికి తావు లేదని తేల్చి చెప్పారు.గడిచిన పదేళ్లలో అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 40 లక్షల పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరి తదితర సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని,అర్హులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్,జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, ఆర్డీవో కృష్ణవేణి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, కేసముద్రం పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళి, తహసీల్దార్ దామోదర్ రెడ్డి,ఎంపీడీవో క్రాంతి,మండల వ్యవసాయ శాఖ అధికారి బి వెంకన్న,తో పాటు పలువురు అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,జిల్లా,మండల నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

## పసలేని విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు

## మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

## ఎమ్మెల్యే సహకారంతో ఫలించిన బెలిదె వెంకన్న కృషి

స్టేషన్ ఘనపూర్, జనవరి 26,మేజర్ న్యూస్(సూర్య):పేదలకు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రెషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభో త్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ప్రభుత్వ పథకాల సంబంధించి న ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు.ప్రతి పక్షాలు చేస్తున్న పసలేని విమర్శలు ప్రజలు పట్టించుకోవద్దని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం దేశంలోనే గొప్ప విషయమన్నారు.బండి సంజయ్,కిషన్ రెడ్డిలకు తెలంగాణపై ప్రేమ ఉంటే మన రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డిఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో 4 సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు మొత్తం కలిపి కోటి మంది లబ్ది దారులకు లబ్ది చేరుకుంటుందన్నారు. 31 మార్చి 2025 వరకు అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు కొరకు సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి రూ.1,78,950 కోట్ల రూపాయలు ఒప్పందం కుదుర్చుకుని వస్తే కిషన్ రెడ్డి,బండి సంజయ్ ఏడుస్తున్నారని ఎద్దేవా చేశారు.ఇందిరమ్మ పేరు పెడితే జాగలు ఇవ్వమని కేంద్రం అనడం సిగ్గు చేటన్నారు. గ్రామంలో అర్హులైన 119 మందికి ఇందిరమ్మ ఇళ్ళు,750 మందికి రైతు భరోసా,150 మందికి రేషన్ కార్డులు,31 ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను సంబంధించిన ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులుఉంటే వారికికూడా అందజేయడం జరుగుతుం దన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.కావున ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు.గత కొన్నేళ్లుగా గ్రామాభివృద్ధిలో బాగంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదెలు వెంకన్న గ్రామంలోని సమస్యలు ఎమ్మెల్యేకు దృష్టికి తీసుకెళ్తూ ఆయన సహకారంతో గ్రామంలో 4 పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందేలా చేసిన వెంకన్న కృషి ఫలించిన సందర్భంగా వెంకన్న ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,డిపిఓ స్వరూప రాణి, తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఎంపీఓ నర్సింగా రావు,ఏవో చంద్రన్ కుమార్, ఆర్ఐలు శ్రీకాంత్, సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుం ట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీబూర్ల లత శంకర్,గుర్రం రాజు, గన్ను నర్సింహులు,రజాక్ యాదవ్, జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, అజయ్ రెడ్డి,పల్లె రవి, నాగరబోయిన యాదగిరి, కొలిపాక సతీష్, దుంపల పద్మా రెడ్డి,అంబటి కిషన్ రాజు, అయిత వీరేశం, లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి,ఆకుల కృష్ణం రాజు, దుంపల సురేష్, గాదే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులను మంత్రితో కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు







వర్ధన్నపేట.జనవరి26(మేజర్ న్యూస్ సూర్య)వరంగల్ మామునూర్ ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ఆటోలలో 11 మంది ప్రయాణిస్తుండగా నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా ఏడేళ్ల బాలుడు ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా కాగా ఇందులో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరో నలుగురు గాయాలతో చికిత్స పొందుతుండగా మంత్రివర్యులు కొండా సురేఖ మరియు జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి తో కలిసి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు కోరిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజులి అనంతరం మరణించిన వారి కుటుంబాలకు మంత్రి సురేఖ , మరియు ఎమ్మెల్యే నాగరాజు ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు...

## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న ఏఓ



మంగపేట, జనవరి 26, సూర్య ( మేజర్ న్యూస్ [illegible] ములుగు జిల్లా కేంద్రంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురు ఉద్యోగులకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా జిల్లా అధికారులు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఏఓ ఎదునూరి చేరాలు ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అందుకోవడంతో పలువురు శోషల్ మీడియా ద్వారా ప్రశంసల వర్షం కురిపించారు.

## తెలంగాణ ఆటో యూనియన్

## నూతన కమిటీ ఎన్నిక

వర్ధన్నపేట.జనవరి26(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో తెలంగాణ ఆటో యూనియన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షుడు. కన్నం కుమారస్వామి అధ్యక్షులు. భూక్య యాకూబ్ ఉపాధ్యక్షులు. మేకల రాజుప్రధాన కార్యదర్శి. బానోత్ రమేష్.సహాయ కార్యదర్శి. ఆబర్ల కుమారస్వామి.కోశాధికారి. బానోత్ సంపత్ నాయక్. కార్యవర్గ సభ్యులు గారె ప్రతాప్. కంచర శ్రీనివాస్మాలోతు.సంతోష్ నాయక్చిక్ కొండ శంకర్ చెవ్వల లింగం భూక్య రమేష్ బానోత్ భాస్కర్ లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



మంగపేట, జనవరి 26, సూర్య(మేజర్ న్యూస్):ఇటీవల అనారోగ్యంతో బోర్ నర్సాపూర్ గ్రామ బిఆర్ ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ చిట్యాల నరేష్ తల్లి చిట్యాల మంగమ్మ మృతి చెందగా ఆదివారం బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయలు, 25 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు మూగల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ ముగల రాము, సాధనపల్లి రవి, బోడ మహేష్, చిట్యాల రవీందర్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు










భూపాలపల్లి, జనవరి 26, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో య గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు జాతీయ జెండా ను ఎగుర వేశారు. సబ్ కోర్టు ప్రాంగణంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గత మూడు రోజులుగా నిర్వహించిన ఆట పాట పోటీలలో గెలుపొందిన వారికి న్యాయమూర్తులు బహుమతులు అందచేశారు.

**న్యాయవాదులకు శిక్షణ తరగతులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాం : కూనూరు సురేష్ కుమార్**

జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో భూపాలపల్లి బార్ అసోసియయేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు శిక్షణ తరగతులు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సినియర్ న్యాయవాదులను తీసుక వచ్చి వివిధ సబ్జెక్టుల పై అవగాహన కల్పించేందుకు గతంలో రెండు సార్లు నిర్వహించామని భవిష్యత్తులో కూడా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామనని న్యాయవాదులంతా అనుక్షణం అప్ డేట్ కావాలని పేర్కొన్నారు.

**బార్ అండ్ బెంచ్ రిలేషన్ మంచిగా ఉండాలి**

బార్ అండ్ బెంచ్ రిలేషన్ మంచిగా ఉన్నప్పుడు మాత్రమే కోర్టు లు సజావుగా సాగుతాయని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కూనూరు సురేష్ కుమార్ అన్నారు. అందులో న్యాయమూర్తులతో పాటు న్యాయవాదులకు కూడా బాధ్యత ఉందని చెప్పారు. స్వాతంత్ర సంగ్రామం నుండి నేటి వరకు కూడా న్యాయవాదుల పాత్ర దేశ అభివృద్ధికి ఎంతో గణనీయంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి నారాయణ బాబు, సినియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి అఖిల , బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ , ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జాయింట్ సెక్రటరీ చిరంజీవి, కోశాధికారి సంఘం రవీందర్ , క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి ఆరేల్లి వెంకటస్వామి, లైబ్రరీ సెక్రెటరీ కంప అక్షయ, కార్యవర్గ సభ్యులు రత్నం కిరణ్, వేషాల అనిల్ , నీలం ప్రశాంత్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి రఫీ, ఈఫ్ డిఫెన్స్ కౌన్సిల్ మెరుగు రవీందర్, డిఫెన్స్ కరెన్సీ ప్రియంక , సినియర్ న్యాయవాదులు శ్రీనివాసచారి , న్యాయవాదులు వసంత రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.